## సమన్వయంతో రైతులకు సేవలు అందించాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

వరి అనుబంధ రంగాలలో సాగు పద్ధతులలో నూతన విధానాలను అవలంబించాలి



2లో...




# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 23, ఆగష్టు 2023 | 16 పేజీలు





# భవిష్యత్ కార్యాచరణలో ఎర్రదళం

ప్రభాతవార్త, సూర్యాపేట/నల్లగొండటౌన్ : ఉద్యమాల ఖిల్లా నల్లగొండ జిల్లా. కమ్యూనిస్టులకు మంచి పట్టున్న జిల్లా. వామపక్ష పార్టీలంటే ముందుగా నల్లగొండ ఆ తరువాత ఖమ్మం జిల్లాలు గుర్తుకు వస్తాయి. ఈ రెండు ఉమ్మడి జిల్లాల్లో వామపక్షాలు ఆధిపత్యాన్ని కలిగి ఉన్న రోజులు అందరికీ తెలిసిందే. పోరాటాలు, ఉద్యమాలను ఉవ్వెత్తున నిర్వహించారు. ప్రజల సమస్యలపై రాజీలేని పోరు సాగించి వారిని చైతన్యపర్చడంతో పాటు పేద ప్రజల పక్షాన నిలబడ్డారు. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం అంటూ నినదించారు. ప్రజలను కదిలించడంలో, ఉద్యమాలను చేపట్టడంలో వారికెవరూ సాటి లేరు. ఎన్నో ప్రజా, రైతు ఉద్యమాలకు ఊపిరి పోసి వేటినీ లెక్కచేయకుండా ముందుకు నడిచారు. కేసులకు వెనకడుగు వేయలేదు. లాఠీలకు బెదరలేదు, తూటాలకు అదరలేదు.

## సర్కారు బడుల్లో సృజనాత్మకత పెంపునకు

# నూతన విధానాలతో బోధన

- టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ పోర్టల్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- నూతన పద్ధతుల్లో బోధించే ఉపాధ్యాయులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త-నల్లగొండ : సర్కారు బడుల్లో విద్యార్థులకు సృజనాత్మకత పెంచడానికి నూతన విధానాలతో బోధనపై ప్రత్యేక దృష్టి సారించింది. గతేడాది నుంచే తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక తరగతుల పిల్లలకు వినూత్నంగా బోధిస్తున్నారు. ఈక్రమంలో ఉపాధ్యాయుల్లో కొత్త ఆలోచనలు, సృజనాత్మకత, సామర్థ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా 'టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ'(టిఐఆర్)అనే పోర్టల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టిఎస్ఐసి) వారు పాఠశాల విద్యాశాఖ సహకారంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూతన పద్ధతులతో బోధించే వారి నుంచి దరఖాస్తులనూ ఆహ్వానిస్తున్నారు.



2లో...

## నేడు మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆత్మీయ సమ్మేళనం



నకిరేకల్, ప్రభాతవార్త : ఈనెల 23న నకిరేకల్‌లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ టికెట్లు ప్రకటించే విషయంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంకు అన్యాయం జరిగినందన్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 9.30గంటలకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు, తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులు అందరు హాజరై అభిప్రాయాలు తెలియజేయాలని, భవిష్యత్తు కార్యచరణపై చర్చించనున్నట్లు తెలిపారు.






## అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

రూ.60లక్షల సొత్తు స్వాధీనం
8 తులాల బంగారం, 8 తులాల వెండి, కారు, ద్విచక్రవాహనం స్వాధీనం
వివరాలు వెల్లడించిన ఎస్‌పి అపూర్వరావు

మిర్యాలగూడ క్రైం, ప్రభాతవార్త : రాత్రి వేళ దొంగతనాలు చేస్తున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను మంగళవారం మిర్యాలగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్పి అపూర్వరావు వెల్లడించిన వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా నర్సారావుపేట ఎన్జీవో కాలనీకి చెందిన వెంకటరావు, అదే జిల్లా రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన దమ్ము సుధాకర్‌లు వృత్తిరీత్యా కూలీలు. జల్సాలకు అలవాటు పడి ఈజీగా డబ్బు సంపాదించేందుకు బైపాస్ వెంట ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు.



2లో...

# భవిష్యత్ కార్యాచరణలో ఎర్రదళం

మొదటి పేజీ తరువాయి

అంతిమ లక్ష్యం ఉద్యమాలతోనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందంటూ ఉద్యమాల బాట పట్టిన కమ్యూనిస్టులు నేటికీ తమను చాటుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నర్రా రాఘవరెడ్డి, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం వంటి ఎంతో మంది కరుడుగట్టిన కమ్యూనిస్టులు తెలంగాణ సాధన రైతాంగ పోరాటం లాంటి ఉద్యమాలను నడిపిన చరిత్ర నల్లగొండకు ఉంది. వామపక్షాలంటే ఉద్యమాల్లో ముందుంటారనేది నిర్వివాదాంశం. ఎన్నికలు వచ్చాయంటే అభ్యర్థుల గెలుపు, ఓటముల్లో కొంత మేరకు ప్రభావం చూపే ఓటు బ్యాంకు వామపక్షాలకు ఉంది. ఏళ్ల తరబడి పార్టీ మారకుండా క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వారు కొందరు ఉన్నారు. పార్టీ సిద్ధాంతాలను విస్మరించకు ండా కట్టుబడి నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్నారు. కాలానుగుణంగా మారుతున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కొంత మేరకు వామపక్షాల ప్రభావం తగ్గినప్పటికీ ప్రతి ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకు శక్తిని నిరూపిస్తున్నారు. 2022లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థికి వామపక్షాలైన సిపిఎం, సిపిఐ మద్దతు ఇచ్చాయి. బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు నిరంతరం శ్రమించారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్‌లో జరిగే శాసనసభ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్, వామపక్ష పార్టీల మధ్య పొత్తు కొనసాగుతుందని సిపిఎం, సిపిఐ పార్టీలతో పాటు పలు ప్రతిపక్ష పార్టీలు కూడా భావించాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ ఒకేసారి 115 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించి వామపక్షాలకు షాక్ ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో వారు ఆశించిన స్థానాల్లో కూడా బిఆర్ఎస్ అభ్యర్థుల పేర్లు ప్రకటించడం ఊహించని పరిణామం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గాల్లో వామపక్ష అభ్యర్థులు పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తారని ఆశించగా నిరాశే ఎదురైంది. అంతే కాకుండా ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, వైరా స్థానాల్లో పోటీకి టిఆర్ఎస్ అభ్యర్థుల పేర్లు ప్రకటించడంతో భవిష్యత్ కార్యాచరణపై ఎర్రదళం దృష్టిసారించింది. సిపిఎం, సిపిఐ పార్టీల అగ్రనేతలు మంగళవారం హైద్రాబాద్‌లో సమావేశమై జరగబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. మరో రెండు, మూడు రోజులు వరుస సమావేశాలు నిర్వహించి చర్చలు జరిపి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించేందుకు వామపక్ష పార్టీల నాయకులు సమాయాత్తం అవుతున్నారు. వాస్తవంగా వామపక్షాలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని మొదటి నుండి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా బిజెపిని వ్యతిరేకిస్తుండడంతో బిఆర్ఎస్‌తో వామపక్షాలు చేతులు కలిపేందుకు ముందుకు వచ్చాయి. అందులో భాగంగానే మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చి టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాయి. పొత్తు అదే విధంగా కొనసాగుతుందని ఆశించారే తప్ప కనీసం మాట వరుసకైనా సంప్రదించకుండా వామపక్షాలు ఆశించిన స్థానాల్లో సైతం బిఆర్ఎస్ అభ్యర్థులను కెసిఆర్ ప్రకటిస్తారని సిపిఎం, సిపిఐ నాయకులు ఊహించలేదు. ఈ నేపధ్యంలోనే వామపక్ష పార్టీలు సమావేశాల్లో చర్చించి సిద్ధాంతపరమైన నిర్ణయాలు తీసుకోనున్నాయి. దాదాపు ఒంటరిగానే అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు సిపిఎం, సిపిఐ సమాయాత్తం అవుతున్నట్లు సమాచారం. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పోటీ చేశాయి. 2009లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బిఎల్ఎఫ్)గా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేశాయి. 2014లో ఒ ంటరిగా పోటీ చేయగా 2018లో బహుజన ఫ్రంట్‌గా ఎన్నికల బరిలో నిలిచాయి. జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్‌తో పొత్తు కుదరకపోవడంతో ఒంటరిగానే పోటీ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొ ండ జిల్లాలో పలు నియోజకవర్గాల్లో వామపక్ష పార్టీల ఓట్లు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, మునుగోడు, నకిరేకల్, దేవరకొండ, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూరనగర్, సూర్యాపేట నియోజకవర్గాల్లో వామపక్ష పార్టీల ప్రభావం కొంత మేరకు ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. అభ్యర్థుల గెలుపు, ఓటములపై వారి ఓటింగ్ శాతం ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు. ఏది ఏమైనప్పటికీ ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ప్రభావం కలిగిన వామపక్ష పార్టీల భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండనుందో వేచి చూడాలి. రాజకీయ విశ్లేషకులు, పరిశీలకులు కూడా ప్రస్తుతం నెలకొన్న రాజకీయ సమీకరణలు, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ చర్చించుకుంటున్నారు.

# సమన్వయంతో రైతులకు సేవలు అందించాలి: కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



వరి అనుబంధ రంగాలలో సాగు పద్ధతులలో నూతన విధానాలను అవలంబించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: వర్షా భావ పరిస్థితులు, ఎస్ఎస్‌పి ద్వారా సాగునీరు కొరత ఉన్నందున వరి విస్తీర్ణం సాగు గత సంవత్సరంతో పోలిస్తే తగ్గే అవకాశం ఉన్నందున గ్యాప్ లేకుండా వరికి ప్రత్యామ్నాయంగా కంది పెసర, మినుము, బొబ్బర్లు, కూరగాయల సాగు, పచ్చి రొట్టె ఎరువులు, పశు పంటల సాగుకు ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ శాఖ హార్టికల్చర్ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో వ్యవసాయ, హార్టికల్చర్, సెరికల్చర్ పశుసంర్థక, మత్స్యశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ ఉద్యాన మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు సేవలు అందించాలని అన్నారు. వరి అనుబంధ రంగాలలో సాగు పద్ధతులలో నూతన విధానాలను అవలంబించాలని ఆయన తెలిపారు. వరి సాగు గ్యాప్ ఉన్న విస్తీర్ణంలో ఇతర పంటల సాగుకు ప్రత్యేక యాక్షన్ ప్రణాళికని సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఎంత మంది ఏవోలు, ఎంఏఓలు ఉన్నారని జెడిని అడగగా 140 మంది విఏలు, 30మంది ఏంఏవోలు ఉన్నారని తెలిపారు. ఎంత మొత్తం స్టాకు నిల్వ ఉన్నది. ఇంకా ఎంత మొత్తం ఎరువులు కావాల్సి ఉందని తెలుసుకున్నారు. 2023 24 రైతు భీమా కింద 2,88,628 మంది నమోదు జరిగినట్లు తెలిపారు. రైతు బీమా ద్వారా రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యము అందరికీ అందేలా చూడాలని అధికారులను ఆయన కోరారు. రైతుబంధు ద్వారా రైతుకు పెట్టుబడి సాయంగా ఎంతమంది రైతులకు లబ్ది చేకూరిందని తెలుసుకున్నారు. ఇప్పటి వరకు రూ. 420కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. హార్టికల్చర్ క్రాపు వైస్ వివరాలు అడిగారు. ఆయిల్‌పామ్ మొక్కలు వివరాలు, నర్సరీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయిల్‌ఫామ్ ఎకరాకు 57మొక్కలు నాటుతున్నట్లు వివరించారు. పశుసంవర్ధక శాఖ ఆసుపత్రులలో ఏఏ సేవలు అందిస్తున్నారని ప్రశ్నించారు. ల్యాబ్‌లో ఎన్ని టెస్టులు చేస్తున్నారు. ఏఏ టెస్టులు చేస్తున్నారు. వెటర్నరీ డిస్పెన్సరీ, రూరల్ లైవ్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మత్స్యశాఖపై సమీక్షించారు. మత్స్యశాఖ పథకాలపై అవగాహన కలిగించాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి సుచరిత, మత్స్యశాఖ వెంకయ్య, ఉద్యానశాఖ అధికారిణి సంగీత లక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

మెదటి పేజీ తరువాయి

2011లో నర్సాపేటలో జైలు పాలయ్యారు. బయటకు వచ్చిన తర్వాత అక్కడ దొంగతనాలు చేస్తే దొరికిపోతామని అలోచించి సరిహద్దులో ఉన్న నల్లగొండ జిల్లాపై కన్నేశారు. ఓ మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు, బుల్లెట్ వాహనాన్ని దొంగిలించి మిర్యాలగూడలో 16, నల్లగొండలో 4 ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డారని ఎస్‌పి తెలిపారు. పగలంతా కాలనీలో రెక్కీ నిర్వహించి సిసి కెమరాలు లేని చోట, బైపాస్‌లకు పక్కన ఉన్న బిల్డింగులను టార్గెట్ చేసుకొని ఇంట్లో జనం ఉండగానే వెనుక డోరు చాకచక్యంగా తెరిచి దర్జాగా దోపిడి చేసుకొని వెళ్లే వారని పేర్కొన్నారు. అలా దోచుకెళ్లిన సొత్తును నర్సారావుపేట ముత్తూట్ ఫైనాన్స్‌లో కుదవపెట్టి సొమ్ము చేసుకునేవారని, ఆ డబ్బుతో క్రికెట్ బెట్టింగులు పెడుతూ జల్సా చేసుకునే వారని తెలిపారు. కొంత బంగారాన్ని హైద్రాబాద్‌లో విక్రయించేందుకు కారులో వెళ్తున్న నిందితులను మిర్యాలగూడ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు పట్టుకొని తమదైన స్టయిల్‌లో విచారించగా ఇంత వరకు వరుస చోరీలతో తమకు ముచ్చెమటలు పట్టించిన దొంగలుగా తేలడంతో ఆశ్చర్యపోవడం పోలీసులవంతైంది. నిందితుల వద్ద నుండి సుమారు రూ.60లక్షల విలువ చేసే 83 తులాల బంగారం, 8 తులాల వెండి, ఒక షిఫ్ట్ డిజైర్ కారు,బుల్లెట్ బైక్‌ను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వరస దొంగతనాలకు పాల్పడిన వారి ఆట కట్టించేందుకు పిడియాక్ట్ కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు నర్సింహారావు, రాఘవేందర్, జితేందర్‌రెడ్డి, మహాలక్ష్మయ్య, ఎస్ఐలు కృష్ణయ్య, రాంమూర్తి, శివకుమార్, రాంబాబు, శ్రీనివాస్‌నాయక్, హెడ్‌కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌గిరి, పి.వెంకటేశ్వర్లు(విటి), కానిస్టేబుళ్లు నరేష్‌కుమార్, అక్బర్, రామకృష్ణ, రవి, వెంకటేశ్వర్లతో పాటు సోమ్లానాయక్, సైదానాయక్, దయాకర్‌లను ఎస్‌సి అపూర్వరావు అభినందించారు.



సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్‌పి



స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ఎంతో ప్రాముఖ్యత: ఎస్‌పి అపూర్వరావు

పట్టణంలో పలు కాలనీలు, కూడళ్లలో ఏర్పాటు చేసిన 36 సిసి కెమెరాలను జిల్లా ఎస్‌పి అపూర్వరావు స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సుమారు 9లక్షల వ్యయంతో అధునాతన వైర్‌లెస్ సిసి కెమెరాలు పలు కాలనీలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటి ఫుటేజ్ అంతా పట్టణంలోని పోలీస్ స్టేషన్లో అనుసంధానం చేయబడి ఉంటుందని, ఎక్కడ ఎలాంటి నేరాలు జరిగిన పోలీసుల దృష్టికి వచ్చే అవకాశం ఉందన్నారు. నేరాల నియంత్రణలో, నిరూపణలో సిసి కెమెరాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయన్నారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, నేరాలను అరికట్టడంలో, చేధించడంలో జిల్లా పోలీసులు ఎప్పుడూ ముందుంటారన్నారు. నేరాల కట్టడిలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకారం అందించాలని, తమ దృష్టికి వచ్చినా, ఎలాంటి అక్రమాల గురైనా నేరుగా పోలీసులకు తెలుపాలని కోరారు. ఆమె వెంట డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు నర్సింహారావు, రాఘవేందర్, ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐలు కృష్ణయ్య, నర్సింహులు, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జాబితాలో పేర్లు ఉన్నవారే ఓటు హక్కుకు అర్హులు



ప్రభాతవార్త సూర్యపేట : ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారే ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎ.వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణపై ఆర్డీవోలు, రాజకీయపార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న వెల్లడించిన ఓటర్ల జాబితాలో పేర్లు నమోదై ఉన్నవారు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకోవచ్చున్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాలు, తహసీల్దార్, కలెక్టరేట్ కార్యాలయాల్లో ఓటర్ల జాబితా ప్రదర్శించడం జరిగిందన్నారు. జాబితాలో పేరు లేనివారు తిరిగి ఫారం-6ను సంబంధిత బూత్‌స్థాయి అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించి నమోదు చేసుకోవాలన్నారు. మార్పులు, చేర్పులకు సెప్టెంబర్ 19వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అక్టోబర్ 4న ఓట ర్ల తుది జాబితాను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. ఓటు వినియోగంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో సృజనాత్మకత పెంపునకు నూతన విధానాలతో బోధన

మొదటి పేజీ తరువాయి

వీటిలో ఉత్తమమైనవి ఎంపిక చేసి పురస్కారాలనూ అందించనున్నారు. ఇప్పటివరకే అనేక మంది ఉపాధ్యాయులు వేర్వేరు పద్ధతుల్లో బోధిస్తున్నారు. సొంతంగా తయారుచేసిన బోధన ఉపకరణాలు, కథలు, ఆటల రూపంలో పాఠ్యాంశాలను చెబుతున్నారు. విద్యార్థులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి పాఠ్యాంశాల్లోని విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. కొందరు పర్పువల్ విధానంలో వివరిస్తుంటే..మరికొందరు సొంతంగా వీడియోలు రూపొందించి డిజిటల్ తరగతుల్లో బోధిస్తున్నారు. ఇలాంటి ఉపాధ్యాయులకు టిఐఆర్ ఓ వేదికగా మారనుంది. వినూత్నంగా పాఠాలు చెప్పేవారి విధానాలను ఈపోర్టల్ నిక్షిప్తం చేయొచ్చు.

## మొదలైన రిజిస్ట్రేషన్లు

టిఐఆర్ పోర్టల్‌లో ఆసక్తిగత ఉపాధ్యాయులు రిజిస్ట్రేషన్లు చేసుకునే ప్రక్రియ మొదలైంది. ఇంటింటి ఇన్నోవేటర్; స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కార్యక్రమాలతో యువ ఆవిష్కరణ వేత్తలు,బాలబాలికలను ప్రోత్సహిస్తున్నట్లుగానే ఉపాధ్యాయులను వినూత్న బోధనలో ప్రోత్స హించనున్నారు. విద్యారంగాభివృద్ధికి చేస్తున్న ఆలోచనలను వారు టిఎస్‌టిఐఆర్.తెలంగాణ.గౌ.ఇన్ అనే వెబ్‌సైట్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి.

## ఆసక్తి గల ఉపాధ్యాయులు ముందుకురావాలి...

ఆసక్తిగల ఉపాధ్యాయులు టీచర్స్ ఇన్నోవేషన్ రెపోసిటరీ కోసం ముందుకు వచ్చి ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని, ఈకార్యక్రమం ద్వారా భావితరాలకు ఉపయోగపడే మరిన్ని ఆలోచనలు, ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు అండగా బుసిరెడ్డి పౌండేషన్

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 22:



విద్యార్థులకు, బడుగు, బలహీన వర్గాలకు అండగా బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళ వారం అనుముల మండలం కొత్తపల్లి, పంగవానికుంట గ్రామాల్లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, పాఠశాలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తనను సంప్రదించాలని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లోని 7 మంది నిరుపేదలకు ఒక్కోక్కరికి 5వేల రూపాయల చొప్పున అర్థిక సహాయాన్ని అందజేసి గ్రామాల్లో పూలమొక్కలు, జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎం ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకతి వెంకట రమణ, సర్పంచ్‌లు శాగం శ్రావణ్ కుమార్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నరేష్ నాయక్, ప్రభావతిసంజీవరెడ్డి, ఉపసర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, కూన్‌రెడ్డి కృష్ణారెడ్డి, పంగా గోవిందు, అలుగుల జంగారెడ్డి, బెడుదూరి వెంకట్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రామ కృష్ణారెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, సజ్జల గోవిందరెడ్డి, వీవీఎస్ ప్రసాద్, కోమటి మధు, భాస్కర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, లింగస్వామి, గొడిత శ్రీనుముదిరాజ్, రమేష్‌చారి, అబ్దుల్ కరీం, సైదాచారి, సుదర్శన్‌రెడ్డి, చామల జయంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనుముల కోటేష్, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల బహిరంగ సభను విజయవంతం చేయాలి

కోదాడ రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త



సెప్టెంబర్ 17న గద్దర్ అన్న యాదిలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం బహిరంగ సభను విజయవతం చేయాలని ఓయు జెఏసి చైర్మన్ కందుల మధు, టిఎస్‌యు అధ్యక్షుడు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్‌లు అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల ఉద్యమ నాయకులతో స్థానిక మార్కెట్ కమిటీ గెస్ట్ హౌజ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతం అయిన కోదాడలో ఉద్యమకారులందరినీ ఒకతాటి మీదకు తీసుకువచ్చి ఉద్యమాన్ని ఉదృతం చేసి గద్దర్ అన్న యాదిలో భారీ బహిరంగ సభను పెట్టి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేయడం, ఈ ప్రాంతానికి చెందిన మీగడ సాయికుమార్ ఆత్మహత్యకు పాల్పడి అమరవీరుడు అయాడు. ఇట్టి తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయసాధనలో నడవాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి సభకు విమలక్క, ఏపూరి సోమన్న, గద్దర్ కుమార్తె వెన్నెల ఇతర కళాకారులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో పోలంపల్లి బాబు, బాలెబోయిన ఉపేందర్, బత్తుల కిట్టు, సైదులు, జనసేన నరేష్, చట్టు భాను, మామిడి భాస్కర్, మేకల వీరబాబు, నవీన్, సాయి, విక్రమ్ పాల్గొన్నారు.

## మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 22:



నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ తనను ప్రకటించడంతో ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిని మర్యాద పూరవకంగా కలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, కేటీఆర్‌కు, జగదీష్ రెడ్డిలకు ప్రత్యేకంగా ధన్య వాదాలను తెలియజేశారు. అనంతరం మంత్రి జగదీష్‌రెడ్డికి పూలమొక్కను అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## కనకదుర్గమ్మ దేవాలయానికి 5వేల విరాళం అందజేసిన మన్నెం రంజిత్‌యాదవ్

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 22:



త్రిపురారం మండలం రాజేంద్రనగర్ గ్రామ పంచాయతీ బుడ్డితండాలోని శ్రీ కనకరదుర్గమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా దేవస్థాన ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత యాదవ్ 5వేల రూపాయల విరాళాన్ని అలయ కమిటీ నిర్వాహకులకు మంగళ వారం అందజేశారు. ఈసందర్భంగా కమిటీ నిర్వాహకులు రంజిత్ యాదవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గాల వారీగా ప్రకటించిన అభ్యర్థుల జాబీతాలో నకిరేకల్ అభ్యర్తిగా చిరుమర్తి లింగయ్యకు మరోసారి అవకాశం కల్పించిన విషయం తెలిసినదే. కాగా తన పై పమ్మకం ఉంచి మరోసారి అవకాశం కల్పించి నందుకు ముఖ్యమంత్రికి అదే విధంగా తన అభ్యర్థిత్వానికి సహకరించిన జిల్లా మంత్రి వర్యులు జగద్వీర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మంత్రి నివాసానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



శ్రావణ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ప్రతినిత్యం స్వామి వారికి ప్రత్యేక పూజార్చనలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, పూజార్చనలను భక్తుల సమక్షంలో నిర్వహిస్తున్నారు. పార్వతీ పరమేశ్వరులను ఎంత పూజిస్తే అంత పుణ్యం కావున భక్తులు ప్రతిరోజు నిర్వహించే ప్రత్యేక పూజార్చనలలో పాల్గొని ఆ ఆదిదంపతుల కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు తెలిపారు. కార్యక్రమాలలో భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎస్‌డిఎఫ్ నిదుల నుంచి మంజూరు చేసిన కురుమ సంఘం అదనపు గదులను, గౌడ సంఘం అదనపు గదుల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ముస్లీం స్మశాన వాటికకు ప్రహరిగోడ నిర్మాణ పనులను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, వార్డు సభ్యులు శ్రీకాంత్, మైసయ్య, జంగయ్య, మున్నా, ముస్లీం మత పెద్దలు తదితరులున్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కట్టంగూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త



ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని అయిటి పాములలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం అయిటిపాముల గ్రామానికి చెందిన కొవ్వూరి రంజిత్ కుమాం (30) గత కొంతకాలంగా బిఎస్పీ పార్టీలో కోశాధికారిగా పనిచేస్తూ వచ్చే జీతంతో ఇల్లు గడవడం కష్టంగా ఉండి గ్రామస్తుల వద్ద సుమారు రూ.6లక్షల అప్పులు చేసి అప్పులు ఎలా తీర్చాలి అనే మానసిక వేదనతో మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరు లేని సమయంలో చూసి చీరతో ప్రూఫ్ ఐరన్ పైపుకు ఉరివేసుకొని చనిపోయాడు. ఈమేరకు మృతుని భార్య గంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కట్టంగూర్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## అంజనేయస్వామి గుడిలో 101 కొబ్బరికాయల మొక్కు తీర్చుకున్న బీఆర్ఎస్ నాయకులు

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 22:



నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే నోముల భగత్‌ను రెండవ సారి ప్రకటించడంతో హాలియా మున్సిపాలిటీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి మొగులయ్య అధ్వర్యంలో హాలియాలోని అంజనేయస్వామి అలయంలో 101 కొబ్బరికాయల మొక్కును మంగళ వారం తీర్చుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేస్తున్న నోముల భగత్‌కు నియోజకవర్గ యువత మొత్తం అండగా ఉండి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు రావులపాటి ఎల్లయ్య, రావులపాటి లింగయ్య, లింగాల నగేష్, రావులపాటి వెంకటయ్య, పెరుమాళ్ల రాంబాబు, గురజాల సైదులు, తులారాజు, షేక్ ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన పరామర్శ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన నాగరం లక్ష్మణ్ కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున మంగళవారం రూ.5వేలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు ప్రసాద్, నగేష్, సందీప్, యూసుఫ్, ప్రభాకర్, ముత్యాలు, కళ్యాణ్ మనోహర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబం, స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ అభినందించారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో త్రివేణి కళాశాల విజయభేరి

కోదాడ రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ యూనివర్సిటీ సోమవారం ప్రకటించిన 4, 6వ సెమిస్టర్ డిగ్రీ రెగ్యులర్ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన త్రివేణి డిగ్రీ కళావాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. కళాశాలకు చెందిన సాంబారు హారిక దొంగరి స్వస్తిత, వీరంరెడ్డి సాయిచందన 10 ఎస్‌జిపిఎ సాధించారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూనివర్సిటీ స్థాయిలో సెమిస్టర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు 10 ఎస్‌జిపిఎ సాధిస్తున్నారన్నారు. ఈ స ంవత్సరం సెమిస్టర్ ఫలితాలలో 10 ఎస్‌జిపిఎ ముగ్గురు విద్యార్థులతో పాటు 30 మందికి పైగా విద్యార్థులు 9 గ్రేడ్ సాధించినట్లుగా తెలిపారు. కళాశాలలో అంకితభావం కలిగిన అధ్యాపకుల ద్వారా విద్యను అందిస్తూ అన్ని రంగాలలో విద్యార్థులను ముందంజలో ఉంచేందుకు కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులకు ప్రిపేర్ చేయించడం, వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్



పెంపొందిం చడం జరుగుతుందన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పుల కనుగుణంగా కొత్త కోర్సులు కళాశాలలో ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. శివశంకర్, పొనుగోటి సైదులు, లక్ష్మయ్య, సాజిద్, కాశయ్య, తాటికొండ శ్రీనివాస్, వెంకట్, అరుణ, త్రివేణి, రంగారావు, శ్రీనివాస్, గోవర్ధన్, అశోక్ పాల్గొన్నారు.




## బిసి కులాలను మోసం చేసిన కెసిఆర్

కోదాడ రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో 52 శాతం బిసిలు ఉన న్నప్పటికీ వారికి 19 శాతం మాత్రమే అభ్యర్థులుగా ప్రకటించి అనేక బిసి కులాలను అవమానపరిచాడని కోదాడ టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఒరుగంటి ప్రభాకర్ అన్నారు. సమాజంలో ఎక్కువ ఓట్లు కలిగిన ముదిరాజ్, పెరిక, విశ్వకర్మ, వడ్డెర ఇలాంటి అనేక కులాలకు కనీసం ఒక్క అభ్యర్థిని కూడా ప్రకటించకపోవడం వారిని అవమానించినట్లేనన్నారు. బడుగు బలహీనవర్గాల ఓట్లతో రాజ్యాధికారాన్ని చేపట్టి మంత్రివర్గంలో, అభ్యర్థుల్ని ప్రకటించడంలో వారిని మోసం చేశాడన్నారు. టిడిపి మొదటి నుండి బీసీలకు పెద్దపీట వేస్తుందన్నారు. టిడిపి గతంలో తెలంగాణలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్. కృష్ణయ్యను ముందుగానే ప్రకటించడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో బిసి నాయకులను రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా నియమించిందన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల వారికి 50 శాతంకు తగ్గకుండా బీసీలను అభ్యర్థులుగా ప్రకటిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాలు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మునిగిపోడుతున్న పడవ లాంటిదని, కెసిఆర్ గతంలో ఎన్నడూ లేనంతగా ఈ ఎన్నికల్లో భయపడుతున్నాడన్నారు. దానికి నిదర్శనం రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయాలని నిర్ణయించుకోవడమేనన్నారు.



## ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, ఆగస్టు 22 ప్రభాతవార్త

కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష ్కరించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. ఏళ్ల తరబడి కాంట్రాక్టు ఉపాధ్యా యులు, ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, సర్వీస్ క్రమబద్ధీ కరించక పోవడంతో నష్టపోయే అవకాశం ఉందన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల కనుగుణంగా వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించా లని డిమాండ్ చేశారు. కొంత కాలంగా సమస్యల పరిష్కారానికై ఆందోళనలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వ ం స్పందించకపోవడం శోచ నీయమన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 29 హైద్రాబాద్‌లో మహాధర్నాకు పిలుపు నిచ్చారన్నారు. ప్రభుత్వం ఆలోచించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని శ్రీనివాస్ కోరారు.

## ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ గెలుపు ఖాయం: మాజీ ఎంపిటిసి

మునగాల, ఆగస్టు 22 ప్రభాతవార్త



తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేరును ప్రకటించడం హర్షించదగ్గ విషయమని రేపాల మాజీ ఎంపిటిసి బత్తుల ఉషా శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ముఖద్వారం అయిన కోదాడ నియోజకవర్గం ఒక బీసీ బిడ్డకు టిక్కెట్ కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు మల్లయ్యయాదవ్ ప్రజలకు చేసిన సేవలను గుర్తించి రెండవసారి మల్లయ్యయాదవ్‌ను తప్పకుండా గెలిపిస్తారన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పథకాలు అమలు చేసి ప్రజలకు మంచి జరగాలంటే ఒక్క బిఆర్ఎస్‌తోనే సాధ్యమని వారు అన్నారు.

## రెండవ ఎఎన్ఎంల లాగిన్‌ను నిలిపివేయాలని వినతి

అనంతగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త



రెండవ ఎఎన్ఎంలు నిర్వహించే వైద్య సేవలను నిలిపివేయాలని కోరుతూ మంగళవారం ఎఎన్ఎంలు డాక్టర్ రంజిత్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. రెండవ ఎఎన్ఎంలు తమ వైద్య సేవల కోసం ప్రభుత్వం కేటాయించిన లాగిన్‌ను నిలిపివేయాలని, వేరే ఎఎన్ఎంలతో వైద్య సేవలను కొనసాగించకుండా ఆపివేయాలని మండల వైద్యాధికారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## విద్యార్థుల నమోదు పెంపుకు కృషి చేయాలి

నడిగూడెం, ఆగస్టు 22 ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకు లెక్చరర్లు కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి(డిఐఈవో) జానపాటి కృష్ణయ్య అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా లెక్చరర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నమోదు శాతం పెరిగేందుకు లెక్చరర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నాణ్యమైన విద్యనందించా లన్నారు. విద్యతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. వృత్తి పట్ల నిబద్దత, అంకిత భావం అవసరమన్నారు. అప్పుడే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, లెక్చరర్లు శ్రీధర్, కృష్ణ, మహేష్, వీరన్న, ఈశ్వర్, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి

కోదాడ టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

స్థానిక బాపూజి శాఖా గ్రంధాలయంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, జర్నలిస్టు షోయబుల్లాఖాన్ 75వ వర్ధంతిని సోషల్ యాక్టివిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా షోయబుల్లాఖాన్ చిత్రపటానికి గ్రంధాలయ చైర్మన్ షేక్ రహీం, బత్తుల ఉపేందర్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా బత్తుల ఉపేందర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకై విశాల భావాలు కలిగిన షోయబుల్లాఖాన్ హైద్రాబాద్ సంస్థానాన్ని భారత్ యూనియన్‌లో కలుపుటను సమర్థిస్తూ నిజాం ప్రభుత్వ వ్యతిరేక ప్రజా పోరాటాలను బలపర్చినందుకు నాటి పాలకుల చేతిలో హత్యకు గురయ్యాడన్నారు. తేజ్, రయ్యత్ వంటి పత్రికలు నిషేధానికి గురైనందున ఇమ్రోజ్ అనే పత్రికను ప్రారంభించి నాటి పాలకు దురాఘతాన్ని ఖండించారన్నారు. ఈ కార్యక్రమంలో మునీర్, సుభాని, ముస్తఫా, రాజేష్, యూసుఫ్, ముస్తాక్, నాగరాజు, సాయి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త



పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో సినీ నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ నందిపాటి రాధా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ హాజరై మానసిక వికలాంగుల చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మానసిక వికలాంగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయించారు. ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ ప్రమాద సమయాల్లో ఎవరు కూడా రక్తం అందక చనిపోకూడదని గొప్ప సంకల్పంతో చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి కిన్ని లక్షల మందికి ఉచితంగా రక్తం అందిస్తున్నారన్నారు. చూపు కోల్పోయిన అభాగ్యుల కొరకు వారు ఈ ప్రపంచాన్ని చూడాలని నేత్రదాన కార్యక్రమాలను, కరోనా సమయంలో ఆక్సిజన్ అందక ఎంతో మంది అభాగ్యులు చనిపోతున్న సమయంలో వారి కొరకు తన స్వంత ఖర్చుతో ఆక్సిజన్ బ్యాంకులను ఏర్పాటు చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న తన అభిమానులు కూడా సేవా రంగంలో ముందుకు నడిపిస్తున్నటువంటి నిశబ్ద ప్రజా సేవకుడు చిరంజీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా ఉపాధ్యక్షుడు ఒరుగంటి పాండు, జిల్లా నాయకులు కందరబోయిన వేలాద్రి, అబ్బిమళ్ల రవి, రజిని, కుడుముల రాంబాబు, చెడపంగు రాజా తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం అర్హులందరికీ వర్తింపజేయాలి

మునగాల, ఆగస్టు 22 ప్రభాతవార్త

గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన వారికి పారదర్శకంగా గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు తహసీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం అ ందజేశారు. ఈ సందర్బంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో అర్హత కలిగిన ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని, పక్షపాత ంగా గ్రామాల్లో సర్వే నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేయాలని, రాజకీయ జోక్యాలతో పైరవీకారులకు కాకుండా అసలైన నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోట ప్రవీణ్‌కుమార్, కోట జ్యోతిబాస్, జిల్లేపల్లి వినయ్, జిల్లేపల్లి నరేష్, బాలకృష్ణ, మాతంగి అంజి తదితరులు పాల్గొన్నారు.



## హరితహారంలో భాగంగా మొక్కలను పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్

తుర్కపల్లి ప్రభాతవార్త:



కలెక్టర్ ఆదేశానుసారం తెలంగాణలో హరితహారంలో భాగంగా గతంలో నాటిన మొక్కలను తుర్కపల్లి మండలం చొక్లా తండా, పెద్ద తండ, ములకలపల్లి, వాసాలమర్రి గ్రామాల్లో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జింకల శ్యాంసుందర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మల్టీ లెవెల్ అవెన్యూ ప్లాంటేషన్, ఇంటింటికి పంపిణీ చేసిన మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఒ మానే ఉమాదేవి, ఎంపీఒ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సురేష్, స్వరూప, సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

మోటకొండూరు ప్రభాతవార్త:

గృహలక్ష్మి పథకం కింద సొంత ఇంటి నిర్మాణం కోసం వచ్చిన దరఖాస్తులను మండల స్థాయి అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. మంగళవారం ఇంటి నిర్మాణం కోసం ఖాళీ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షల ఆర్థిక సహాయం చేయనున్నది. గృహలక్ష్మి పథకం కింద సొంత ఇంటి నిర్మాణం కోసం వచ్చిన దరఖాస్తులను ఎంపీఒ కిషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారుల బృందం పరిశీలన చేపట్టింది. ఇంటి నిర్మాణం కోసం ఖాళీ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షల ఆర్థిక సహాయం చేయనున్నది. ఇందు కోసం లబ్ధిదారుల నుంచి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో దరఖాస్తులు 1375 స్వీకరించగా, వీటిలో 1030 పరిశీలించారు. 345 పెండింగ్‌లో ఉన్నట్లు డిప్యూటీ తహసీల్దార్ సురేష్ తెలిపారు. పరిశీలించడానికి బృందాలను అధికారులు ఏర్పాటు చేశారు. దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి వారికి ఇప్పటికే ఏమైనా ఇల్లు ఉందా, లేకుంటే ఇంటి నిర్మాణం కోసం ఖాళీ స్థలం ఉందా, స్థానికంగానే ఉంటున్నారా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి ఉన్నారా వంటి వివరాలను అధికారులు సేకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల దళిత గిరిజన డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి

భువనగిరి ప్రభాతవార్త:



ఈనెల 26వ తేదీన చేవెళ్లలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ దళిత గిరిజన డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ కోరారు. చేవెళ్లలో జరిగే సభలో దళిత డిక్లరేషన్‌ను ఆవిష్కరించనున్నారని అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా దళిత గిరిజనులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న ఏఐసీసీ అధ్యక్షులు, దళిత నేత మల్లికార్జున ఖర్గేకు ఘన స్వాగతం పలికాలని పీసీసీ అధ్యక్షులు ఏ.రేవంత్‌రెడ్డి, పీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డిలు కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అధిక సంఖ్యలో దళితులను తరలిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్, జిల్లా నాయకులు అందె నరేష్, భువనగిరి మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, భువనగిరి పట్టణ అధ్యక్షులు కుంచం రాజు, పోచంపల్లి అధ్యక్షులు కుక్క బాలనరసింహ, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు గోపి శ్రీనివాస్, రాజాపేట మండల అధ్యక్షులు ఎర్రోళ్ల బాబు, నాయకులు ఎర్ర మహేష్, మంద శివ, పాండాల శరత్, బుగ్గ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరమరాల పరిశ్రమను పరిశీలించిన వ్యవసాయశాస్త్రవేత్తలు





కట్టంగూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త

బొరుగుల తయారీకి పెట్టింది పేరు కట్టంగూరు ప్రాంతం. ప్రాంతంలో నెలకొన్న మురమురాల ఇండస్ట్రీస్ ను వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు.ఈసందర్భంగా వాటి లాభ నష్టాలను, వాటి ఉత్పత్తికి అనువైన వరి రకాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ అధిపతి డాక్టర్ ఉమారెడ్డి మాట్లాడుతూ మరమరాలకు ఏడాది పొడవునా డిమాండ్ ఉంటుందని, కావున ఇటువైపు దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి విడుదలైన కొన్ని వరిరకాలను బొరుగుల తయారీకి ఇస్తామని, వాటిని పరిశీలించాలని పరిశ్రమల అధిపతులను కోరారు. వరి రకాలైన డబ్ల్యూజిఎల్ 915, కెఎన్ఎం 118, జెజిఎల్ 24423 రకాలను పరిశీలించాలని, వాటి ఉత్పత్తి ఈ ప్రాంతంలో చాలా ఉందని, వాటిని ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు దామోదర్‌రాజు, డాక్టర్ సతీష్‌చంద్ర, కంపాసాగర్, వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ లింగయ్య, శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్, స్థానిక మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్, మరమరాల వ్యాపారవేత్తలు నల్లపాండరి, రాపోలు వెంకటేశ్వర్లు, గంజి వెంకన్న, చెరుకు రామన్న పాల్గొన్నారు.

## నకిరేకల్ బరిలో సిపిఎం పార్టీ : తుమ్మల

కట్టంగూర్, ఆగస్టు 22 ప్రభాతవార్త



త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్‌లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. మంగళవారం కట్టంగూరు మండల కేంద్రంలో సిపియం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్రంగా పోటీ చేయాల్సి వస్తే సిపిఎం పార్టీ పోటీలో ఉంటుందని తెలిపారు. పొత్తులో భాగంగా నకిరేకల్ స్థానం ఇవ్వాల్సి వస్తే పై పార్టీ నిర్ణయం ప్రకారం వదులుకుంటామన్నారు. కార్యకర్తలంతా ఎన్నికలకు సిద్ధమై అవకాశవాద రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు. సిపిఎం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు. అవకాశవాద రాజకీయాలకు తావివమ్మన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు చిలుమల రామస్వామి,మురారి మోహన్, ఇటుకుల సురేందర్. గడగోజు రవీంద్రచారి, కక్కిరేణి రామస్వామి,ఊట్కూరి యాదయ్య,జాల రమేష్, కారింగు మల్లేష్, శ్రీను, నాగయ్య, నాగులపాటి మల్లేష్,సత్తయ్య పాల్గొన్నారు.

## నివేదికలు పారదర్శకంగా అందజేయాలి

### - కలెక్టర్ ఎస్.వెంకటరావు

ప్రభాతవార్త సూర్యపేట

జిల్లాలో మున్సిపల్, గ్రామ పంచాయితీలపరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సిఎంఆర్ సేకరణ,అంగన్వాడీకేంద్రాలు నిర్వహించే కార్యక్రమాలు, పల్లె ప్రకృతివనాలు, తెలంగాణ క్రీడాప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకతివనాలు, వైకుంఠదామాలను ఆయా మండలాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు మంగళవారం పరిశీలించారు. ప్రతిఅంగన్వాడికేంద్రంలో పిల్లలకు అందిస్తున్న మెను, పాఠశాలల్లో విద్యార్థులహాజరుశాతం, మధ్యాహ్న భోజనం అమలు, కోటి మొక్కల కార్యక్రమాలను స్థానిక ఎంపిడివోలు, ఎంపివోలతో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులపై పరిశీలన చేపట్టారు. నివేదికలను పారదర్శకంగా అందజేయాలని కలెక్టర్ ఎస్.వెంకటరావు స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. అభివృద్ధి పనులన్నింటిని పూర్తిస్థాయిలో పరిశీలించి సౌకర్యాలు లేకపోతే నివేది కలను అందజేయాలని సూచించారు. నెలలో రెండు పర్యాయాలు సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి నెల తనిఖీలు చేపడతామని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలలో సిఈవో సురేష్‌కుమార్, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, జిల్లా అధికారులు రామారావు నాయక్, తిరుపతయ్య, దయానందరాణి, శంకర్, అనసూర్య, శ్రీధర్, శిరీష, రాంపతి, యాదయ్య, శ్రీనివాస్, డాక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

వలిగొండ, ప్రభాతవార్త :



మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన పలుసం ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ నాయకులు వంజాల రామాంజనేయులుగౌడ్ కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగేందర్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, పబ్బు శ్రీనివాస్, దానయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సంగెం మండలంలోని సంగెం గ్రామానికి చెందిన దుబ్బ మల్లమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందగా కుటుంబసభ్యులకు వలిగొండ వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ రూ.5వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసరి రాంరెడ్డి, తాడూరి యాదగిరి, ఉండాడి సత్యనారాయణ, నకిరేకంటి బాలయ్య, కొమిరె వెంకటేశం, గంగాపురం వెంకటేశం, దుబ్బ రవి, జక్కుల మహేష్, కొమరె నాగార్జున శ్రీరాములు, సంగెం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర అమోఘమైంది

### -గద్దర్ పాటలేని సమాజాన్ని,తెలంగాణ ఉద్యమాన్ని ఊహించలేము

### -సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి

భువనగిరి ప్రభాతవార్త:

స్థానిక పాత వివేరా ఫంక్షన్ హాల్‌లో ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంతాప సభ ఘనంగా జరిగింది. సభలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, గాదె ఇన్నయ్య, నాగారం అంజయ్య, బట్టు రామచంద్రయ్య, బెల్లి చంద్ర శేఖర్, ప్రజా కళామండలి నేత రాజ నర్సింహ తదితరులు ప్రసంగించారు. సంతాప సభకు రావి సురేందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, పాశం యాదగిరి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే గొప్ప కళాకారుడు గద్దర్ అని కొనియాడారు. ప్రజల బాధలు ఆకాంక్షలు సాధించుకున్న తెలంగాణలో నెరవేరలేదని గద్దర్ ఆవేదన చెందాడని అన్నారు. గద్దర్ తన తుది శ్వాస వరకు పేదల పక్షాన నిలిచినందుకు సభ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ హమీద, శ్రీనివాసచార్యులు, డి.బాల నర్సయ్య, భువనగిరి శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మహిళలకు రక్షణలేదు

## ..గిరిజనమహిళపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం

## ...బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి

దేవరకొండ,22ఆగష్టు,ప్రభాతవార్త:

గిరిజన మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే పోలీసులను విధులనుండి తొలగించి,బాధిత కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణలేదని ,స్వాతంత్ర్యదినోత్సవంరోజున అర్థరాత్రి ఎల్బీనగర్ పోలీసులు గిరిజన మహిళ లక్ష్మిని థర్డ్‌డిగ్రీతో తీవ్రంగా గాయపరిచారని ఆవేధన వ్యక్తం చేశారు. గాయపడిన లక్ష్మి కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని తెలిపారు. ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఆమె పట్ల ప్రవర్తించిన తీరు అమానుషమని,లాఠీలతో తీవ్రంగా కొట్టడం దుర్మార్గమన్నారు. నగర నడిబొడ్డున జరిగిన ఈ సంఘటనకు నైతికబాధ్యత వహించి ముఖ్యమంత్రి కెసిఆన్ తక్షణమే హోంమంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం కోటిరూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు



పూర్తిగా క్షీణించాయని పోలీసులు బడుగు బలహీనవర్గాలు,గిరిజన దళితలమీదనే పనికట్టుకు హింసిస్తున్నారని, దేశంలో ఎక్కడో జరిగిన సంఘటనకు స్పందించే ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ నగరంలో జరిగిన సంఘటనకు ఎందుకు స్పందించలేదని వారు ప్రశ్నించారు.బాధిత కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, రాష్ట్ర నాయకులు కళ్యాణ్ నాయక్,పట్టణాధ్యక్షులు గుండాల అంజయ్య,డిండి మండల అధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, తిరుపతిగౌడ్, సోమిడి రాజు,తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతుల ఆరోగ్య పరీక్షలు

గుర్రంపోడ్, ఆగస్టు 22, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతుల ఆరోగ్య పరీక్షలు జరపడం జరిగింది. ఈ ఆరోగ్య పరీక్షలకు హాజరైన వారికి ఆరోగ్య లక్ష్మి భోజనాలకి 33 మెంబర్స్‌కి భోజన సదుపాయం కల్పించడం జరిగింది. గర్భవతులు ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి మరియు పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కొండల్‌రావు, డిటిడిఎంహెచ్ఓ కుషాకుమారి, హెచ్ఓఈ కృష్ణస్వామి, పిహెచ్‌సి డాక్టర్ భవాని, చక్రవర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ రజియా, విజయ, లక్ష్మమ్మ, వెంకటమ్మ, ఆయా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కెసిఆర్‌కు ముదిరాజలపై ఎందుకు ఇంత వివక్ష

## -ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షులు

## వెంకటేష్ ముదిరాజ్


పెద్దవూర, ఆగస్టు 22 ప్రభాతవార్త:



ముదిరాజలను కించపర్చేలా పాడి కౌశిక్‌రెడ్డి పరుష పద జాలంతో తిడితే సీఎం కెసిఆర్ కనీసం స్పందించలేదని ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముదిరాజ్‌లను తిట్టిన పాడి కౌశిక్‌రెడ్డికి ప్రమోషన్ ఇచ్చిన కెసిఆర్ తాజాగా అభ్యర్థుల ప్రకటన తరువాత కెసిఆర్ నిజస్వరూపం బట్టబయలు అయిందన్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గం అయిన ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక్క టిక్కెట్ కూడ ఇవ్వక పోవడం చూస్తే కెసిఆర్‌కు ముదిరాజ్ సామాజిక వర్గంపై ఎంత వివక్ష ఉంది అనేది అర్థం అవుతుందన్నారు. జానాభాలో అతి తక్కువ జానాభా కలిగిన సామాజిక వర్గానికి పెద్దపీట వేసిన కెసిఆర్ అతిపెద్ద సామాజిక వర్గమైన ముదిరాజ్‌లను చిన్నచూపు చూడటం వెనుక అంతర్యం ఏమిటో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా ముదిరాజ్ సామాజిక వర్గం ఆలోచించుకోవాలన్నారు. ముదిరాజ్‌లను చిన్నచూపు చూస్తున్న కెసిఆర్‌కు బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి నాయకులు జోగు రమేష్ ముదిరాజ్, పిడిగం రామకృష్ణముదిరాజ్, పిడిగం చిన్నవెంకటేష్‌ముదిరాజ్, చిన్ని ముదిరాజ్, గుర్రం శంకరయ్య ముదిరాజ్, కోటేష్ ముదిరాజ్ తెలిపారు.

# మంత్రి జగదీష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్, ఆగస్టు 22 ప్రభాతవార్త



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా మంత్రి గుంతకంట్ల జగదీష్‌రెడ్డిని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి చౌటుప్పల్ సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదం రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రతినిధులు మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి జగదీష్‌రెడ్డి నాయకత్వంలో మరోసారి జిల్లాల్లో 12 స్థానాల్లో గులాబి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యమ్రకంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, తూర్పునూరి మల్లేశం, తూర్పింటి యాదయ్య, బొడిగె ఆనంద్, బాతరాజు లింగస్వామి, చెన్నగోని వెంకటేశం, బాతరాజు యాదయ్య, పిట్టల శంకరయ్య, మహేందర్, రమేష్, శంకరయ్య, లింగ స్వామి, సలీం, వివిధ గ్రామాల గ్రామశాఖ అద్యక్షులు, నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డివిఎన్ రెడ్డి దాతృత్వం కిడ్నీ బాధితుడికి చెక్కును అందజేసిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బ్రహ్మారెడ్డి

నాగార్జునసాగర్, ఆగస్టు 22, ప్రబాతవార్త:



నల్లగొండ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ హాలీం సాజిద్ అనే వ్యక్తికి రెండు కిడ్నీలు చెడిపోయాయి అని డాక్టర్లు చెప్పడంతో వారి అమ్మగారు ఒక కిడ్నీ ఇస్తా అని డాక్టర్లకు చెప్పింది. దాంతో హైద్రాబాద్ యశోద హాస్పిటల్‌లో ఆపరేషన్‌కి రూ. 11లక్షలు ఖర్చు అవుతుందని వారు తెలిపారు. ఆ విషయం చెప్పడంతో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి ప్రోద్బలంతో పెద్దవూర మండలం ఎల్లమ్మగూడెం గ్రామానికి చెందిన దాచిరెడ్డి మాధవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు డివెన్‌రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. లక్ష రూపాయలను బాధితుడికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్న బ్రహ్మానందరెడ్డి మంగళవారం నాడు అందజేశారు.

# మినీ జాబ్ మేళ

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు తేది 24.08.2023న ఉదయం 10 గంటలకు ఐటిఐ క్యాంపస్‌లో జాబ్‌మేళ నిర్వహించుటకు నల్లగొండ జిల్లా ఉపాధికల్పన అధికారి ఎన్.పద్మ తెలిపారు. కంపెనీలో వివిధ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ చదివిన 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల స్త్రీ పురుషులు అర్హులు ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయోడేటా మరియు ఒరిజినల్స్ తీసుకొని ఐటిఐ క్యాంపస్, బిటిఎస్, ఎంఎల్‌జి రోడ్ నల్లగొండకు హాజరు కాగలరు. మరిన్ని వివరాలకు సెల్ 9030206741, 7095612963 సంప్రదించగరు.

# టిఎస్‌సిపిఎస్‌ఈయు సభ్యత్వ నమోదు

కొండమల్లేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

టిఎస్‌సిపిఎస్‌ఈయు సభ్యత్వ నమోదులో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రాందాస్, పాఠశాల ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, సైదానాయక్, లింగారెడ్డి, చంద్రయ్య, వెంకటయ్య, దయాకర్, సీతారాం, శీనయ్య, గోవర్ధన్, సమ్రీన్, నిర్మలాదేవి పాల్గొన్నారు.




# దాడి చేసిన కేసులో నిందితుడికి శిక్ష

నిడమనూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త

భూతగాదా విషయంలో దాడి చేసి గాయపర్చడంతో పాటు ధూషించిన కేసులో నిందితుడికి ఒక నెల జైలు శిక్ష లేదా రూ. 1000 జరిమానా విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి టి. స్వప్న తీర్పు వెల్లడించినట్లు లైజన్ ఆఫీసర్ తెలిపారు. 2017, సెప్టెంబర్ 1వ తేదీన నారాయణపేట తండాకు చెందిన కొర్రా సన్యా కుమారుడు వెంకన్నను అదే తండాకు చెందిన కొర్రా జైపాల్ వ్యవసాయ భూమిని చదును చేసే విషయంలో జరిగిన ఘర్షణలో అసభ్య పదజాలంతో ధూషించి నోటితో కొరికి గాయపర్చడంతో భాదితుడు సన్యా ఫిర్యాధు మేరకు నాటి ఎస్ఐ కుర్మయ్య కేసు నమోదు చేశారు. సాక్ష్యులను విచారించిన జూనియర్ సివిల్ జడ్జి స్వప్న నేరం రుజువు కావడంతో సదరు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. భాదితుడి తరపున పిపి ఎం. సాధన కేసు వాదనలు కోర్టుకు వినిపించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దైద రవీందర్‌ను ప్రకటించాలని ఏకగ్రీవ తీర్మాణం

**నకిరేకల్,ఆగస్టు 22 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించి ఎమ్మెల్యే అభ్యర్థిగా దైద రవీందర్‌ను ప్రకటించాలని కోరుతూ నకిరేకల్‌లో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. నకిరేకల్‌లో మంగళ వారం శకుంతల ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమా వేశంలో వారు మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకు దైద రవీందర్‌కు ఇవ్వాలని తీర్మాణం చేశారు. గత 5సంవత్సరాలుగా కార్యకర్తలకు అందు బాటులో ఉంటూ పేదలకు, కార్యకర్తలకు ఆర్థిక సహాయాలు, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడన్నారు. ఈ మేరకు తీర్మాణం కాపీలను టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఏఐసిసి ప్రతినిధులకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల రఘునందన్‌రెడ్డి, బాదిని సోమయ్య, రంగు వీరయ్య, దూలం సోమయ్య, కొల్లు నర్సింహ్మ, చింత పున్నయ్య, సందినేని వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, ఆంజ




నేయులు, బండ వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రంగారెడ్డి, మన్నె సైదులు, సుధాకర్, సురేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మట్టపల్లి, మహేష్, సామరాజు, మాచర్ల శేఖర్, నరేష్, వెంకన్న, రవి, రాజేష్, మల్లయ్య, నరేష్, సతీష్, మల్లారెడ్డి, రాములు, జలెందర్‌రెడ్డి, మధుకర్, భాగ్యరాజు, రాజేంద్ర ప్రసాద్, రామచంద్రు, మురళి, వెంకన్న, నాగయ్య, యాదగిరి, ఉదయ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి పథకం కింద ఇంటిని నిర్మించి ఇవ్వాలి

**కేతేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ఎం పార్టీ కార్యాలయంలో సిపిఐఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో సిపిఐఎం పార్టీ సిపిఎం సీని యర్ నాయకులు బోళ్ళ నరసింహారెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి పథకం కింద ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద ఇస్తున్నటువంటి మూడు లక్ష రూపా యలు ఇంటి పునాది ఖర్చు కూడా సరిపోవు కాబట్టి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో 20ఏళ్ళకు పైగా ఇళ్ల స్థలాలు లేక చానా కుటుంబాలలో పెళ్లిలై భార్య పిల్లలు ఉన్నా కూడా ఉండేటందుకు ఇల్లు కూడా లేక ఇరుకు గదుల్లో జీవనం కొనసాగిస్తున్న టువంటి పరిస్థితి ఉంది. కాబట్టి అర్హులైన వారందరికి ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య సిపిఐఎం పార్టీ సీనియర్ నాయకులు లక్కపాక రాజు, కోట లింగయ్య, గుండగాని శ్రీను, చౌగోని నాగయ్య, చెరుకు సత్తయ్య, కర్ర బాలయ్య, కూకుట్ల శోభన్ తదితరులు పాల్గొన్నారు.




# మృతదేహానికి పూలమాల సత్కరించిన రెవ. జీవ ప్రకాశం బల్లెం

**కేతేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామంలో బుగ్గోజు మదనాచారి (75) అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కేతేపల్లి మండల అధ్యక్షులు రెవ. జీవ ప్రకాశం బల్లెం పూలమాల సత్కరించి దుఖ: సాగరంలో ఉన్నటువంటి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించి ఓదార్చి, దైర్యపరచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రెవ. జీవ ప్రకాశం బల్లెం మాట్లాడుతూ మధనాచారి మరణం కుటుంబానికి తీరనిలోటని పేర్కొన్నారు. వారు లేని లోటును తప్పకుండా దేవుడు తీరుస్తాడని తండ్రి లేని వారికి తండ్రిగా విధవరాలుకి న్యాయకర్తగా ఆయన ఉండి నడిపిస్తాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్



ఫెలోషిప్ కేతేపల్లి మండలం సెక్రటరీ, స్థానిక సంఘాల కాపరి, రెవ. అరిగె హోనోక్‌రాజ్, యునైటెడ్ పాస్టర్ కేతేపల్లి మండల ట్రెజరర్ జిల్లా సుదర్శన్, యానాల వెంకట్‌రెడ్డి (డానియెల్ రెడ్డి) రెవ. సామ్యూల్, అంజయ్య, బొగ్గోజు డెవిడ్, ఉపేంద్రచారి గ్రామ పెద్దలు, నాయకులు పాలివారు, తదితరులు పాల్గొని సమాధి కార్యక్రమాన్ని దేవునికి మహిమకరంగా జరిగించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చిట్యాల, ఆగస్టు 22 ప్రభాతవార్త**

వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో సిలివేరు మౌనిక శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రజలకు హెల్త్ చెకప్ చేసి బిపి, షుగర్, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ సంబంధిత వాటి గురించి పలు సూచనలు చేశారు. అవసరం ఉన్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ వార్డులోని ప్రతి ఒక్కరు కూడా పరిశుభ్రతను పాటిస్తూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఇంట్లో పూల కుండీలు, నీటి తొట్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాంపు ఏర్పాటు చేసిన డాక్టర్ కిరణ్‌కుమార్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ దాసరి నర్సింహ, బెల్లం క్రాంతికుమార్, గండమల్ల శంకర్, మొహమ్మద్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణ మాసం ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త**



అత్యంత శుభప్రదమైన శ్రావణమాసం మంగళవారం సందర్భంగా మండలంలోని మాండ్ర గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారి మూత విగ్రహానికి పంచామృతాభిషేకము, సింధూర అలం కరణ, అర్చనలు, అష్టోత్తరశతనామార్చనలు ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు మళ్ళీ ఎమ్మెల్యే టిక్కెట్టు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి మాజి సర్పంచ్ మల్లెబోయిన సైదులు, మేడి రాములు, మల్లెబోయిన పెద్దగొల్ల, నర్సింహ్మా, మల్లేష్, రెముడాల అంజయ్య, మొట్టు వెంకన్న, కృష్ణయ్య, ఉపేందర్ , కుమ్మరి కుంట్ల శంకరయ్య, పంగ యాదయ్య, గోపి, తదితర భక్తులు, గ్రామస్థులు ,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నకిరేకల్ నియోజకవర్గంలోని టిడిపి అధ్యక్షులు ఓటర్ లిస్ట్‌ను తీసుకెళ్ళాలి

**నకిరేకల్,ఆగస్టు 22 ప్రభాతవార్త :**



నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో టిడిపి అధ్యక్షులు ఓటర్ లిస్ట్‌ను తీసుకెళ్ళి తప్పు ఒప్పులు తెలియజేస్తే ఫిర్యాదు మేరకు అధికారులు సరిచేస్తారని టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య తెలిపారు. నకిరేకల్‌లోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ ఆధ్వర్యంలో అన్ని పార్టీల ఇంచార్జిలతో ఎలక్షన్ ఓటర్ లిస్ట్‌పై సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని పార్టీలకు అన్ని మండలాల ఓటర్ లిస్ట్‌ను ఒక సెట్ ఇచ్చినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు ఓటర్ లిస్ట్‌లను తీసుకెళ్ళాలని సూచించారు.

# బిజెపి ఎస్సీ మోర్చా ఉద్యమ కార్యచరణ కమిటి

**కేతేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



బిజెపి ఎస్సీ మోర్చా ఉద్యమ కార్యచరణ కమిటి కేతేపల్లి మండల ఇంచార్జి చినేని జానయ్య ఆధ్వర్యంలో తాళకుంట గ్రామంలో దళిత బందు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా చినేని జానీ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దరఖాస్తులు అన్ని త్వరలోనే జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశమళ్ళ బాలరాజు వెంకన్న, సైదులు, పట్టెటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ పై అభినందనల వెల్లువ

**నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త**



నకిరేకల్ శాసనసభ స్థానానికి వరుసగా మూడోసారి బరిలో నిలుస్తున్న శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు ఆయనను భేటీ అయి శాలువాలు మరియు పూల మాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు తామంతా వెంట ఉంటామని తెలిపారు. చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి శాలువాతో ఆయనను సన్మానించి శుభాకాంఒలు తెలిపారు.

# దేవరకొండ బిఆర్ఎస్‌లో రాజుకుంటున్న అసమ్మతి

### ఆశావహుల దూకుడుతో రచ్చకెక్కుతున్న విభేదాలు



**దేవరకొండ, 22ఆగష్టు, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల పోరుకు సమయం దగ్గర పడుతున్నవేళ అధికారపార్టీ బిఆర్ఎస్‌లో అసమ్మతి రోజురోజుకూ రాజుకుంటుంది. దేవరకొండ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రవర్తన బాగోలేదని టికెట్ ఇవ్వవద్దని గత కొన్ని నెలలుగా వడ్త్యా దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో మరో వర్గం ప్రభుత్వ కార్యక్రమాలకు, ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు దూరంగా ఉంటూ, వ్యతిరేక సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వవద్దని ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యేలకు టికెట్ కేటాయించకముందు రవీంద్రకుమార్‌కు టికెట్ ఇవ్వవద్దని మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డినిసైతం హైద్రాబాద్‌లో మూడురోజుల క్రితం కలిసి విన్నవించారు. వారు సర్దిచెప్పడంతో వెనుతిరిగారు. కాగా సిట్టింగ్ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు టికెట్ ప్రకటించడంతో మరోమారు మంగళవారందేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డులోని కళ్యాణ మండపంలో దాదాపు 3వందల మంది కార్యకర్తలతో దేవేందర్‌నాయక్ వర్గం సమావేశం నిర్వహించి దేవేందర్‌నాయక్‌కు టికెట్ ఇవ్వాలని అసమ్మతివర్గం గట్టిగా కోరారు. దీంతో నియోజకవర్గంలో ఆశావహులదూకుడుతో విబేధాలు రచ్చకెక్కుతున్నాయి. ఈ విషయం దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. వచ్చే ఎన్నికల్లో మెజార్టీ స్థానాలలో విజయం సాధించి మళ్లీ అధికారంకోసం ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేస్తున్న కెసిఆర్ ఆశావహుల దూకుడు పెరగకుండా పిలిపించుకుని సర్దిచెప్పకపోతే పార్టీకి ఇబ్బందులు ఎదురవ్వక తప్పదని పలువురు అంటున్నారు.



## దారిలేక మూతపడిన పాఠశాల

### - భవన వసతి లేక తరలించిన పోలింగ్ బూత్



**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 22 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలోని ప్రాధమిక పాఠశాలకు దారి లేక మూసివేయడంతో స్థానికులు గేదెలదొడ్డిగా వినియోగిస్తున్నారు. ఈ పాఠశాలకు గతంలో దారి సౌకర్యం ఉండగా పాఠశాలను నిర్వహించే వారు. క్రమేపి విద్యార్థుల సంఖ్య తగ్గడంతో ప్రాధమిక పాఠశాల మూసివేయడంతో ఈ భవనంలో అంగన్వాడి కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ భవనానికి దారి మూసివేయడంతో అంగన్వాడికేంద్రం నిర్వహించడానికి వసతి లేక స్థానిక ఒక గదిలో అరకొర వసతులతో నిర్వహిసు_న్నారు. అంతేగాకుండా ఈ భవనంలో గతంలోఎన్నికల సమయంలో 41వ పోలింగ్ బూత్ కేంద్రంగా నిర్వహించే వారు. ఈ పాఠశాలకు దారి లేకపోవడంతో పోలింగ్‌బూత్‌ను కూడా అధికారులు తరలించారు. దీంతో ఈ వార్డులో 679మంది ఓటర్లు ఉండగా వీరిలో 334 మంది పురుషులు, 345మంది మహిళ ఓటర్లు ఉన్నారు. ఈ పోలింగ్ బూత్‌ను తరలించడంతో ఈ ఓటర్లందరు రానున్నఎన్నికలలో దూర ప్రాంతానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించాల్సి వస్తుంది. సంబంధితఅధికారులు జోక్యం చేసుకొని పాఠశాలకు దారి సౌకర్యం కల్పిస్తే ఈ భవనంలో అంగన్వాడికేంద్రం నిర్వహించవచ్చని, రానున్న ఎన్నికల లో పోలింగ్ బూత్ కూడా ఉపయోగపడుతుందని, భవిష్యత్‌లో ప్రభుత్వం అంగన్వాడి కేంద్రానికి నూతన భవననిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే ఈ స్థలంలో నూతన భవనం నిర్మించే అవకాశం ఉన్నందనఅధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని పాఠశాలకు దారి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి




**సూర్యాపేట రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

సైబర్ మోసాలు, లోన్ యాప్‌ల వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి పోలీస అధికారులతో నిర్వహించిన నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవడం ప్రమాదమని, ఇది ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవద్దన్నారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనలో బాగా పనిచేసిన పోలీస్ సిబ్బందికి నగదు రివార్డును జిల్లా ఎస్పీ అందజేశారు. నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా నివేదిక తయారు చేసి కోర్టులో చార్జి వేయడం ద్వారా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సమగ్ర విచారణ ద్వారా నిందితులకు శిక్ష పడే విధంగా చేసి భాదితులకు న్యాయం చేకూరేలా అధికారులందరూ భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ త్వరితగతిన న్యాయస్థానం ద్వారా తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు దర్పన్ యాప్‌ను వినియోగించుకోవాలని అలాగే ఇతర జిల్లాలో గుర్తించని డెడ్‌బాడీల కేసుల వివరాలు సమీక్షించుకోవాలన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి గ్రామాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో సైబర్ కమ్యూనిటీ పోలీస్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, రవి, సిఐలు రాజేష్, మహేష్, రాజశేఖర్, అశోక్‌రెడ్డి, శివశంకర్, రాఘవులు, రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 26,27 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు

### ఎన్నికల అధికారి దామోదర్‌రావు



**చండూరు, 22ఆగష్టు, ప్రభాతవార్త :** ఈ నెల 26,27 తేదీలలో ,వచ్చే నెల 2,3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల అధికారి కె.దామోదర్‌రావు తెలిపారు. మంగళవారం చండూరు తహసీల్దార్ కార్యాలయంలో వివిద రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రదర్శించిన ఓటరు ముసాయిదాల్లో ఎలాంటి తప్పులు ఉన్నా సరిచేసుకోవాలని సూచించారు .నియోజకవర్గంలో గతంలో 298 ఉండగా, ప్రస్తుతం 307కు పెరిగాయని, అందులో చౌటుప్పల్ 4, గట్టుప్పల మండలంలో1, చండూరు మండలంలో 1, నాంపల్లి మండలంలో 3 కేంద్రాలు కొత్తగా ఏర్పాటు చేశామని తెలిపారు. ముసాయిదాలో ఓటు వేరొక బూత్‌లో పొరపాటుగా నమోదు అయితే బిఎల్ఓల ద్వారా మార్పిడి చేసుకోవచ్చన్నారు. ఏదైనా కారణాలవల్ల ఓటు నమోదు కాకపోయినట్లైయితే మళ్లీ నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వరప్రసాద్, ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ దీపక్, సీనియర్ సహాయకులు సైదులు, ఎర్రజెల్ల లింగయ్య, షరీఫ్, ప్రభుదాస్, ధనుంజయ్, పెద్దగోని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలక్ష్మీనరసింహాస్వామి వారి సేవలో జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని మంగళవారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన మర్యాదలతో కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి శ్రీస్వామి ప్రసాదాన్ని అందజేశారు.

## తుంగతుర్తి నియోజకవర్గంలో 240104 మంది ఓటర్లు

**తుంగతుర్తి 22 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో రెండు లక్షల 40 వేల 104 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు అక్టోబర్ 1 నాటికి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మోత్కూరు మండలంలో 25646 మంది ఓటర్లు ఉండగా అందులో 12884 పురుషులు, 12672 మంది స్త్రీ ఓటర్లు. అడ్డగూడూరు మండలంలో మొత్తం 21790 మంది ఓటర్లు ఉండగా అందులో 10892 పురుష ఓటర్లు, 10898 స్త్రీ ఓటర్లు. శాలిగౌరారం మండలంలో 36730 మంది ఓటర్లు ఉండగా అందులో 18470 పురుష ఓటర్లు, 18257 మంది స్త్రీ ఓటర్లు. జాజిరెడ్డిగూడెం మండలంలో 22222 మంది ఓటర్లు ఉండగా అందులో 11167 మంది పురుష ఓటర్లు, 11055 మంది స్త్రీ ఓటర్లు. నూతనకల్ మండలంలో 26542 మంది ఓటర్లు ఉండగా అందులో 13521 మంది పురుష ఓటర్లు, 13021 మంది స్త్రీ ఓటర్లు. మద్దిరాల మండలంలో 23497 మంది ఓటర్లు ఒడగా అందులో 11879 మంది పురుష ఓటర్లు, 11617 మంది స్త్రీ ఓటర్లు. తుంగతుర్తి మండలంలో 31587 మంది ఓటర్లు ఉండగా అందులో 16046 పురుష ఓటర్లు, 15541 మంది స్త్రీ ఓటర్లు. నాగారం మండలంలో 22036 మంది ఓటర్లు ఉండగా అందులో 10991 మంది పురుష ఓటర్లు, 11042 మంది స్త్రీ ఓటర్లు. తిరు మలగిరి మండలంలో 30054 మంది ఓటర్లు ఉంగా అందులో 15208 మంది పురుష ఓటర్లు, 14846 మంది స్త్రీ ఓటర్లు ఓటర్లుగా నమోదై ఉన్నారు. ఇంకా అక్టోబర్ నాటికి ఓటరుగా నమోదయ్యే అవకాశం ఉన్నం దున ఇంకా ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.


# ఉత్కంఠకు తెర దించిన సీఎం కేసీఆర్

- ఊపు మీదున్న బీఆర్ఎస్ క్యాడర్
- ఆలేరు టిక్కెట్ గొంగిడికే కేటాయింపు
- చాకచక్యంగా చక్రం తిప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

**గుండాల, ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల టిక్కెట్లు వ్యవహారంపై సీఎం కేసిఆర్ ప్రకటించనున్నారని ఊహాగానాలు రావడంతో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ముచ్చెమటలు పెట్టాయి. ఇదిలా ఉండగా వరుసగా మూడవ సారి ముచ్చటగా ఆలేరు టిక్కెట్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి అవకాశం తిరిగి దక్కడంతో ఆ పార్టీ క్యాడర్ హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఉత్కంఠకు తెర దింపుతూ అభ్యర్థులను ప్రకటించడంతో ఆలేరు నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ కార్యకర్తలు బాణాసంచాలు పేల్చుతూ స్వీట్లు, మిఠాయిలుపంచుకుని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు జిల్లా సహకారంతో ఎక్కడికక్కడ ప్రజలను అడిగి మౌళిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించి వందలాది కోట్ల నిధుల మంజూరు చేస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గత 30 సంవత్సరాల సింగిల్‌విండో చైర్మన్ అనుభవం, గత 10 ఏండ్ల ఎమ్మెల్యే అనుభవాన్ని చాకచక్యంగా ఉపయోగిస్తూ అసమ్మతిని తగ్గించే ప్రయత్నంలో సఫలీకృతం అవుతున్నారు.

ప్రతిపక్ష పార్టీలో ఉండే నియోజకవర్గ స్థాయి కొంతమంది నాయకులు సైతం మరికొద్ది రోజుల్లో బీఆర్ఎస్ పార్టీలో తీర్థం పుచ్చుకునేందుకు మహేందర్‌రెడ్డితో రహస్యంగా మంతనాలు జరిపిన సంఘటన సైతం లేకపోలేదు. కాగా బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న నియోజకవర్గం పరిధిలోని కొంతమంది నాయకులు గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఎంపీటీసీలను, జడ్పీటీసీలను, సర్పంచ్‌లను ఓడించడానికి తెర వెనుక చీకటి ఒప్పందాన్ని డీసీసీబీ చైర్మన్ చేతికి పూర్తి ఆధారాలతో చేరాయి. అయినా ఉద్యమ కాలం నుండి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఎమ్మెల్యే గెలుపుకు రెండు సార్లు పనిచేశారని, మరోమారు పెద్ద మనస్సు చేసుకుని క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా సముచిత స్థానం పార్టీలో కల్పిస్తూనే పార్టీ క్యాడర్‌ను ముందుకు తీసుకుపోతూ క్షేత్రస్థాయిలో వాటిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నారు. గతంలో కొంతమంది నాయుకలు చేసిన తప్పులు తిరిగి పునరావృత్తం చేస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నుండి షాక్ అయిన వార్తలను విని, తమ రాజకీయం ఉనికిని కోల్పోవాల్సిన వాతావరణం ఎదురు కాక తప్పని వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. బీఆర్ఎస్ పార్టీలో ఒకవైపు క్రియాశీలకంగా పనిచేస్తూనే మరోవైపు ప్రతిపక్ష నాయకులతో రహస్య మంతనాలు జరుపుతూ పార్టీకి నష్టం చేసే వ్యక్తులు ఎవ్వరెవ్వరూ ఉన్నారని గొంగిడి మహేందర్‌రెడ్డి గ్రామాల్లో తనకు నమ్మిన కార్యకర్తల ద్వారా సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టిగా పార్టీ బలోపేతానికి పనిచేయడంతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించేలా అటు ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి, ఇటు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కల్పిస్తున్న భరోసా పార్టీ క్యాడర్‌లో కొండంత ఉత్సాహం నింపినట్లు అవుతుంది.






# అసైన్‌మెంట్ పరీక్షల ఫీజులను తగ్గించాలి

- మంత్రికి వినతిపత్రం ఇచ్చిన ట్రస్మా నాయకులు
- స్పందించిన మంత్రి జగదీష్‌రెడ్డి



**నల్లగొండటౌన్ ఆగస్ట్ 22 ప్రభాతవార్త :** డిసిఇబి 2023-24 విద్యా సంవత్సరానికి సమ్మేటివ్ అసైన్‌మెంట్ పరీక్షల ఫీజులను తగ్గించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ట్రస్మా నాయకులు మంగళవారం విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. దీనికి వెంటనే స్పందించిన మంత్రి నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల డీఈవోలకు ఫోన్ చేసి హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఏ విధంగా పరీక్షల ఫీజులను వసూలు చేస్తున్నారో అదే విధంగా పరీక్ష ఫీజులను నిర్ణయించాలని ఉమ్మడి నల్లగొండ డీఈఓలకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఒకే విధంగా పరీక్ష ఫీజులు ఉండేటట్లు చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఉమ్మడి నల్లగొండ,ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నల్లబోతు భాస్కర్‌రావు, నోముల భగత్, గాదరి కిషోర్,పైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డిలను కలిసి పరీక్ష ఫీజులను తగ్గించుటకు కృషి చేసినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు యానాల ప్రభాకర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా ట్రస్మా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి.వి.రావు, భువనగిరి ట్రస్మా అధ్యక్షులు పగడాల జలందర్ రెడ్డి, సూర్యపేట ట్రస్మా నాయకులు మారం లింగారెడ్డి, పగడాల ఉపేందర్‌రెడ్డి, ట్రస్మా నల్లగొండ టౌన్ అధ్యక్షులు ఎండి.అజీజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కామ నర్సింహ, ప్రచార కార్యదర్శి పొట్లపల్లి గిరిధర్‌గౌడ్, ప్రభాకర్,పుచ్చకాయల వెంకటరెడ్డి, మట్ట చెన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



**భువనగిరి ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి తనను ఆలేరు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సీఎం చంద్రశేఖరరావును ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆమెకు కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి 100 శాతం పోలింగ్‌కు సహకరించాలి

## -కలక్టర్ వినయ్ కృష్ణారెడ్డి




**భువనగిరి ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, బాధ్యతగా ఓటు వేయాలని, వంద శాతం పోలింగ్‌కు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందరింలో ఎన్నికల నిర్వాహణకు సంబంధించి స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా జిల్లా కలెక్టరు అధ్యక్షతన సీనియర్ సిటిజెన్స్, (పీడబ్ల్యూడీ) దివ్యాంగులకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులతో మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహనలో భాగంగా ఓటరు అవగాహన, ఓటరు చైతన్యం కార్యక్రమాలకు సంబంధించి స్వీప్ ప్రచార కార్యక్రమాలు జిల్లాలో చేపట్టడం జరిగిందని, గత శుక్రవారం నాడు భువనగిరి, ఆలేరు నియోజకవర్గఆలకు సంబంధించి 5కే రన్ నిర్వహించడం జరిగిందని, అలాగే మంగళవారం మీతో ఓటరు జాబితా వెలువరించడం జరిగిందని, అక్టోబరు 19 వరకు ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఓటు నమోదు కోసం, మార్పుల కోసం ఫారమ్ 6, 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వచ్చే అక్టోబరు ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్ వెళ్లి ఓటు వేయడం ప్రజాస్వామ వ్యవస్థలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, దీనికి ప్రతి ఒక్కరూ తమ సహకారం అందించాలని కోరారు. 80 సంవత్సరములు నిండిన వారికి, దివ్యాంగులకు పోలింగ్ స్టేషన్‌లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించి ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతుందని, అయినా కూడా పోలింగ్ స్టేషన్‌కు రాలేని 80 సంవత్సరాలు నిండిన వారికి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం వారు ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నట్లుల తెలిపారు. గతంలో జిల్లాలో 91 శాతం పోలింగ్ నమోదు జరిగిందని, దీనిని ఇంకా ఎక్కువ చేసేందుకు స్వీప్ ప్రచార కార్యక్రమాల ద్వారా అందరితో మమేకం కావడం జరుగుతుందని తెలిపారు. తమ కుటుంబ సభ్యులను, యువతను ఖచ్చితంగా పోలింగ్ రోజున ఓటింగులో పాల్గొనేలా సీనియర్ సిటిజెన్స్ ప్రోత్సహించాలని, అర్బన్ ప్రాంతాలలో కృషి ఓటింగ్ వంద శాతం అయ్యేలా చూడాలని, తమ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండి ఓటు వేసేలా చూడాలని, అందరం కలిస్తేనే, ఇళ్లిల్లూ ప్రచారం చేస్తేనే అన్ని ప్రాంతాలలో పోలింగ్ శాతం పెరుగుతుందని, అందరూ తమ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు శెట్టి బాలయ్య, జిల్లా సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అధ్యక్షులు శంకరరెడ్డి, జిల్లా సీనియర్ సిటిజెన్ అసోసియేట్ ప్రెసిడెంట్ బాలేశ్వర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యతో ఎన్నికల నిర్వహణ, పౌరుల బాధ్యతలు, ఓటు విలువ, ఓటు ఆవశ్యకత గురించి వివరించారు. ప్రజలకు సేవ చేసే వారినే ఎన్నుకోవాలని, ప్రజాస్వామ్య బద్ధంగా పౌరునికి సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించు కోవాలని, ప్రజలకు సేవలందించే సేవాతత్పరులనే ఎన్నుకోవాలని, వచ్చే అక్టోబరు 19 వరకు ఉన్న ఓటరు సవరణ కార్యక్రమాల ద్వారా ఓటు హక్కులు పొందాలని అన్నారు. కార్యక్రమం అనంతరం సీనియర్ సిటిజెన్స్ మంచి కంటి వెంకటేశం, శెట్టి బాలయ్య, మల్లేశం, నర్సింహారావు, శంకర్‌రెడ్డి, సత్యనారాయణ, కృష్ణయ్యలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్‌డిఓ అమరేందర్, స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసిల్దార్ అంజిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి ఆగస్ట్ 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోమంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

## - 12 తులాల బంగారం, రూ.85 వేల నగదు స్వాధీనం

మేళ్ళచెరువు ఆగస్ట్ 22 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో వరుస దొంగతనాలు చేస్తున్న వ్యక్తి ఎర్రకుంటతండా గ్రామానికి చెందిన వాంకుడోతు నాగరాజును మేళ్లచెరువు పోలీసులు పట్టుకొని అతనివద్ద ను ంచి 12 తులాల బంగారం, రూ.85వేల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు. గ తంలో కూడా ఇతనిపై చాలా కేసులున్నాయని, ఇండ్లలో అనేక దొంగతనాలకు పాల్పడుతున్న నాగరాజును చాకచ క్యంగా నేడు పట్టుకొని కోదాడ డిఎస్‌పి ప్రకాశ్‌యాదవ్‌కు అప్పగించామని ఎస్ఐ తెలిపారు. వరుస దొంగతనాలకు పాల్పడే దొంగను పట్టుకున్న మేళ్లచెరువు ఎస్ఐను, పోలీసులు నరహరి, రాంబాబు, నాగేశ్వరరావు, రామారావు, నరేష్‌నాయక్‌ను డిఎస్‌పి ప్రకాశ్‌యాదవ్, సిఐ రామకృష్ణారెడ్డి అభినందించారు. నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసు అధికారులు తెలిపారు.



# దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా

త్రిపురారం,22ఆగస్టు,ప్రభాతవార్త:



హిందూ సనాతన ధర్మాలతోపాటు సంస్కృతి,సంప్రదాయాలను కాపాడటంలో దేవాలయాల పాత్ర కీలకమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ అన్నారు. మండలంలోని రాజేంద్రనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల బుడ్డితండాలో భక్తుల కొంగుబంగారమైన కనకదుర్గమ్మతల్లి దేవాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికి 5వేల రూపాయల విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులు ధనావత్ సేవా లాల్,హరియానాయక్‌లకు అందజేశారు.ఆయన వెంట ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, పెద్దపూర సర్పంచ్ నడ్డి లింగయ్య, తదితరులు ఉన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ: యువకుడు మృతి

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 22 ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణ శివారులోని నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిలో ఖలీల్‌దాబా వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గంటారావుక్యాంపుకు చెందిన కనకం మహేష్(22) ద్విచక్రవాహనంపై మిర్యాలగూడ వైపు వస్తుండగా గుర్తు తెలియని వాహనం వెనుక నుండి కొట్టింది. అప్పై అతని తలపై నుండి వాహనం వెళ్లడంతో తల ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏర్పుల శ్రీనివాస్

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) భాస్కర్‌ను సమాచార హక్కు చట్టం ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలంలో తహసిల్దార్ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలని, మండలంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాల్లో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీస్‌కు సమాచార హక్కు చట్టంపై అవగాహన కోసం ఏర్పాటు చేయాలని కోరినట్లు శ్రీనివాస్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చుక్కల శ్రీశైలంయాదవ్, భువనగిరి నియోజకవర్గ అధ్యక్షులు రాకేష్, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు నాగరాజు, కోట భాస్కర్ పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంల దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు


భువనగిరి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత 18 రోజులుగా దీక్ష చేస్తున్న రెండవ ఏఎన్ఎంలకు మంగళవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సంఘీభావం తెలిపారు. ముందుగా ఏఎన్ఎంల జిల్లా అసోసియేషన్ బాధ్యులు ఇరువురు నాయకులకు వినతిపత్రాలు సమర్పించి, వారి సమస్యలను అడిగి తెలియజేసిన అనంతరం పంజాల రామాంజనేయులు గౌడ్, పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు అనేవారే ఉండరని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నవారికి జీతాలు ఇవ్వక రెగ్యులర్ చేయక వేధిస్తూ, వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆయంలో కచ్చితంగా రెండవ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ పక్షాన రెండవ ఏఎన్ఎం పోరాటానికి పూర్తి మద్దతు ఇచ్చి, మీ పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బండారు ఆగమయ్య గౌడ్, యువజన నాయకులు ముచ్చాల మనోజ్, జువ్వగాని శ్రీధర్, సాల్వేర్ ఉపేందర్, ఎండి.శానూర్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డికి సన్మానం

గుండాల, ప్రభాతవార్త :



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన సంజీవరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్లంకి సోమనరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ ధ్యావ కృష్ణారెడ్డి, మరిపడిగ గ్రామశాఖ అధ్యక్షులు గూడెపు కుమార్, తాళ్లపల్లి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

ఆలేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:



బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు సిరికొండ, నామవరం, రావిపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 250 ఉచిత బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.వి.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, గోవింద్‌రెడ్డి, కోదాడ గ్రంథాలయ చైర్మన్ రహీం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, సిరికొండ సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, ఎంపీటీసీలు మది మధుసుదన్‌రెడ్డి, కాంపాటి వెంకన్న, సంజీవరెడ్డి విద్యావతి వెంకటరెడ్డి, సర్పంచులు అలివేలు నారాయణరెడ్డి తండు యాదమ్మ మల్సూర్, నూకల సావిత్రమ్మ, శ్యామ్ లేటి కోటేష్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త



లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో వర్షిత హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత షుగర్, బిపి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షుడు కర్నాటి రమేష్ కోరారు. మంగళవారం వైద్య శిబిరాన్ని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్(డైమండ్) క్యాంపు చైర్మన్, వర్షిత హాస్పిటల్ ఎండి రాంబాబుతో కలిసి రమేష్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఈనెల 30 వరకు అశోక్‌నగర్ సమీపంలో గల వర్షిత హాస్పిటల్‌లో నిర్వహిస్తారని తెలిపారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరాన్ని సందర్శించి ఉచిత పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎం నాయుడు, లయన్స్‌క్లబ్ కార్యదర్శి ఎనగండ్ల లింగయ్య పాల్గొన్నారు.

# డైట్, కుటుంబ కౌన్సిలింగ్, సమాచార కేంద్రాల ప్రారంభం

**పెన్‌పహాడ్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

పెన్‌పహాడ్ మండలంలోని దూపహాడ్ గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినిలు మంగళవారం డైట్, కుటుంబ కౌన్సిలింగ్, సమాచార కేంద్రాలను గ్రామపంచాయితీ కార్యాలయంలో కెవికె హోమ్ సైంటిస్టు డాక్టర్ ఎన్. సుగంధి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు డైట్, కౌన్సిలింగ్ సెంటర్‌లో మంచి ఆరోగ్యం కోసం పోషకాహారం ఎంత ముఖ్యం అని వాటి యొక్క విలువలు, ప్రాముఖ్యతను గ్రామస్తులకు తెలిపారు. గర్భిణీ స్త్రీలు, పిల్ల తల్లులు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన ఆహారం గురించి కూడా వివరించారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లలో ఉండే పోషక విలువలను తెలిపారు. ఈ కేంద్రంలో వివిధ వయసుల వారికి, ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుపుతామన్నారు. కుటుంబ కౌన్సిలింగ్ సెంటర్‌లో వివిధ రకాల కౌన్సిలింగ్ గురించి సమస్యల పరిష్కారంలో వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇందులో వారు కుటుంబ, వ్యక్తిగత, విద్య, మానసిక ఒత్తిడి లాంటి సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు. సమాచార కేంద్రంలో వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. ఆ పథకాల ప్రయోజనాలు, రైతులకు వాటి నుండి వచ్చే లాభాల గురించి తెలియజేశారు. గ్రామస్తులకు అవసరమైన ఎలాంటి సమాచారాన్ని అయినా ఈ కేంద్రంలో అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా హాజరైన హోమ్ సైంటిస్టు డాక్టర్ సుగంధి మాట్లాడుతూ ఈ కేంద్రాల యొక్క ప్రాముఖ్యతను వారి మాటలో వివరించారు. ఈ కేంద్రంలో విద్యార్థినిలు నెల రోజుల పాటు వారి సేవలను అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఆర్తి శ్రీనివాస్, డీలర్ రాజు, మాతంగి వెంకన్న, బాదె మట్టయ్య, చిందమల్ల భిక్షం, గోపగోని సైదయ్య, నిమ్మల నర్సమ్మ, సుమీల, నన్నెపంగ పున్నమ్మ, నిమ్మల ఇందు, ఎరుకల సుజాత, విద్యార్థినిలు దివ్య, వైష్ణవి, భాగ్యశ్రీ, శార్వాణి, దీపికరెడ్డి, శివాని, మనోగ్న, శ్వేత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త**



ఆలయ అభివృద్ధి కోసం తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బిఆర్ఎస్ మండల నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కొండమడుగు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మంగళ్ల మైసమ్మ తల్లి దేవాలయానికి రంగులు వేయడం కోసం సమకూర్చిన రూ.25 వేలను మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ గార్లపాటి కృష్ణమూర్తికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు పెంటబోయిన ఎట్టయ్య, యర్కలి పెంటయ్య, ఆరుమూళ్ల జహంగీర్, సుంకరి శ్రీనురెడ్డి, దూసరి మహేష్‌గౌడ్, కడెం కిరణ్‌కుమార్ తదితరులున్నారు.

## విదేశీ విద్యా పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలి

**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే పేద మైనార్టీ విద్యార్థులకు ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కింద రూ. 20 లక్షలు రెండు విడతలుగా, ఉపకార వేతనం రూ. 60 వేలు రవాణా ఖర్చుల కింద అందజేస్తున్నందున అర్హత గల విద్యార్థులు సెప్టెంబర్ 21వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ(ఇంజనీరింగ్)లో 60 శాతం మార్కులు వచ్చి పోస్టు గ్రాడ్యుయేషన్ చేయుటకు, పిజిలో 60 శాతం మార్కులు ఉండి పిహెచ్‌డి చేయాలనుకునే వారు మాత్రమే పథకానికి అర్హులని తెలిపారు. 2023, జూలై 1 వరకు 35 సంవత్సరాలలోపు ఉన్న ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులు తెలంగాణ ఈ పాస్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

# ప్రజల హృదయాల్లో గద్దర్ చిరస్థాయిగా నిలిచిపోతారు

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త**

ప్రజలు ఉన్నంత కాలం వారి హృదయాల్లో గద్దర్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ప్రొఫెసర్ కాశీం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రజా యుద్ధనౌక గద్దర్, లౌకిక ప్రజాస్వామికవాది జహీర్ అలీఖాన్‌ల సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాటే ప్రాణంగా చివరి వరకు నిలిచిన ఏకైక కళాకారుడు గద్దర్ అన్నారు. తన ఆట పాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్ అన్నారు. ప్రపంచంలో గద్దర్‌ను మించిన కళాకారులు మరొకరు లేరన్నారు. తన జీవితాంతం తాడిత, పీడిత పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేశారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా తాను నమ్మిన ఆశయసాధన కోసం పనిచేశారని గుర్తు చేశారు. శరీరంలో తూటా ఉన్నప్పటికీ ఏ మాత్రం భయపడకుండా పోరాటాన్ని కొనసాగించారన్నారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్క కళాకారుడు కృషి చేయాలన్నారు. అనంతరం గద్దర్, జహీర్ అలీఖాన్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నారబోయిన వెంకటయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో ఖమ్మంపాటి రాములు, మట్టిపల్లి



సైదులు, మందారి డేవిడ్‌కుమార్, ధర్మార్జున్, మాంద్ర మల్లయ్య, కొత్తపల్లి శివకుమార్, రామచంద్రన్, బుద్ధ సత్యనారాయణ, బోడ భానుప్రసాద్, చామకూరి నర్సయ్య, దాసరి రాములు, రేపాక లింగయ్య, ముప్పాని కృష్ణారెడ్డి, తీగల జనార్ధన్, ఆవుల నాగరాజు, కరీం, మాధవరెడ్డి, గుండాల సందీప్, పోలెబోయిన కిరణ్, కోటయ్య, ఎర్రమళ్ల రాములు, సోమశేఖర్, తంగుళ్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ గోపిరెడ్డి వీరారెడ్డి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయనను ప్రజాప్రతినిధులు, మండల అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జింకల శ్యాంసుందర్, జిల్లా పంచాయతీ అధికారిని సునంద, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతీరామ్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్,



పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**మోతె, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం డిఎంహెచ్ఓ హర్షవర్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి సేవలు, వైద్య సేవల గురించి ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని కోరారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వారి వెంట సిహెచ్ఓ. యాదగిరి, కొండ శ్రీను, డాక్టర్ నాగరాజు, సూపర్ వైజర్, ఓపీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను జయప్రదం చేయాలి

**సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త**



కెజిబివి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని ఈ నెల 29న హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు పెద్ద ఎత్తున కదలిరావాలని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, తెలంగాణ ప్రగతిశీల కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు గీతలు పిలుపునిచ్చారు. మంగళవారం ఇమాంపేట కెజిబివిలో మహాధర్నా పోస్టర్‌లను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, అమ్మకాన్ని నిలిపివేయాలని, ప్రజల ఆస్తులను పాలకులు కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. కెజిబివిల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు చాలీచాలని వేతనాలు ఇస్తూ వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, వీరికి పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా కల్పించాలని కోరారు. ప్రతి స్కూల్‌కు సెకండ్ ఎఎన్ఎంను నియమించాలని, పార్ట్ టైం ఉద్యోగులతో రెగ్యులర్‌గా పనిచేయిస్తూ తక్కువ వేతనాలు చెల్లిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జానీబేగం, నిర్మల, జ్యోతి, సూరయ్య, అరుణ, సంధ్య, నాగమ్మ, సరిత, కంచన, రుక్సానా, బేగం తాహెరా తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నిర్మూలనపై పాఠశాల విద్యార్థులకు అవగాహన

**పెన్‌పహాడ్, ఆగస్టు 22 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న హైద్రాబాద్‌లోని సైఫాబాద్‌కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు రక్తహీనతకు గల ముఖ్య కారణాలు, ప్రభావాలు సాధారణ ఆహార పద్ధతుల ద్వారా రక్తహీనతను తగ్గించే ఆహారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకన్న, విద్యార్థినిలు సృజన, శిల్ప, శివాత్మిక, సుమేధ, గౌతమి, అలేఖ్య, శివాని, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడితే నేరస్తులకు కఠిన చర్యలు

**బొమ్మలరామారం, (ప్రభాతవార్త) :**
దొంగతనాలకు పాల్పడితే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో రెండు రోజుల క్రితం మండలంలోని తిరుమలగిరి శివారులో ఉన్న అనురాగ్ క్రషర్ కొద్ది రోజులుగా మూతపడడంతో దాంట్లో ఉన్న వస్తువులపై బీబీ నగర్ మండలంకు చెందిన బానోతు రవి క్రషర్ మిషన్‌లో ఉన్న మోటార్‌ను దొంగలించి కొండమడుగు మెట్టులో స్క్రాప్ దుకాణంలో అమ్ముదానికి ప్రయత్నించగా షాప్ యజమాని దాని కొనక పోగా అది అక్కడే ఉంచాడు. క్రషర్ యజమానులు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో దొంగను చాకచక్యంగా పట్టుకున్నామని ఆయన అన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామని,



అందుకోసమే మీడియా ముందు ప్రవేశపెట్టామని తెలిపారు. మండలంలో దొంగతనాలకు పాల్పడితే అట్టి నేరస్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి ఏఎస్సై అంజయ్య, కానిస్టేబుల్ జనార్ధన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీతోనే రాష్ట్రాలు , దేశం అభివృద్ధి చెందుతుంది

**వలిగొండ, (ప్రభాతవార్త) :**
దేశంతో పాటు దేశంలోని రాష్ట్రాలు బీజేపీతోనే అభివృద్ధి చెందుతాయని కర్ణాటక రాష్ట్రం చించొలి శాసనసభ్యులు డా.అవినాష్‌జాదవ్ అన్నారు. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తెలంగాణ రాష్ట్ర పరిశీలనకు పంపిన విషయం విధితమే. అందులో భాగంగా అవినాష్ జాదవ్ పాల్గొని ముందుగా మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. మండలంలోని జంగారెడ్డిపల్లిలో జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం బీజేపీ నాయులు సీ.ఎన్.రెడ్డి ఫామ్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. అన్ని పార్టీలకు అతీతంగా బిజేపీ సిద్ధాంతాలు ఉంటాయని అన్నారు. అన్ని పార్టీలలో కార్యకర్తల సమీకరణకు డబ్బు, మద్యం అందించాల్సి వస్తుందని, కానీ బీజేపీలో మాత్రం పార్టీ పిలుపు మేరకే పని చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజేపీ బలంగా ఉందని, అందుకు ప్రతి బీజేపీ కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. బీజేపీ పార్టీలో ప్రధాని నరేంద్రమోడీ



కూడా పార్టీ కార్యకర్తనే ముందు హోదా కాదు .. కార్యకర్తలుగానే పనిచేసే ఏకైక పార్టీ బిజేపీ అని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో బీజేపీ బలంగా ఉందని, అందులో వలిగొండ మండలంలో సీనియర్ నాయకులు ఉన్నారని, చిన్న సమాచారంతోనే ఇంత మంది కార్యకర్తలు రావడమే బిజేపీ ప్రతిష్ట అని అన్నారు. భువనగిరి అసెంబ్లీకి రాబోయే ఎన్నికల్లో పార్టీ ఎవరికి టిక్కెట్ ఇస్తే వారి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండలంలోని దాసిరెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం, కులసంఘాలతో సమావేశం అమరవీరుల కుటుంబాల ఓదార్పు, నివాళులు అందించారు. అదేవిధంగా మండలంలోకి టేకులసోమారం గ్రామంలో గల

# ఆలేరులో కాషాయ జెండా ఎగరడం ఖాయం

**తుర్కపల్లి (ప్రభాతవార్త):**
ఆలేరు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని కర్ణాటక ఎమ్మెల్యే చంద్రు కె.లమాని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుని వలె పని చేయాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి మండల బూత్ స్థాయి వరకు ప్రనతి యొక్క కార్యకర్త బీజేపీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి వివరించాలని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన చేస్తున్న అక్రమాలను, అవినీతి పాలనను ఎన్నికల సమయంలో అనేక ఉచిత హామీలను ఇస్తున్నారని ప్రజలకు వివరించి తెలియజేయాలని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో రాబోయే కాలంలో బీజేపీ అధికారంలోకి రావడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ఆచరణలోకి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని వచ్చిన పథకాలను తామే ఇస్తున్నామని గొప్పలు చెప్పే బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే కాలంలో గుణపాఠం చెప్పాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, సూదగాని హరిశంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జోనల్ ఇన్చార్జి, జిల్లా ప్రధాన రాఘువల నరేందర్, తుర్కపల్లి మండల ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి సుభాష్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి దొంకైన రాజు గౌడ్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, యాట పోచమని పెంటయ్య, జక్కుల శ్రీవాణి వెంకటేష్, బొమ్మలరామారం మండలం ఇంచార్జ్ ధ్యానబోయిన సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు మేకల శ్రీనివాస్, పెండెం నరసింహులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో ప్రముఖులు

**యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :**



యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన మర్యాదలతో కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి ఘనస్వాగతం పలికారు. దర్శించుకున్న వారిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొల్లం సంపత్‌కుమార్‌గుప్తలు కుటుంబసమేతంగా విరివిగా దర్శించారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించి వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి ప్రసాదాన్ని అందజేశారు.

## గొంగిడి సునీతహ్యాట్రిక్ విజయాన్ని సాధించాలని ప్రత్యేక పూజలు

**యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :**
ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి మూడవ సారి ఎమ్మెల్యేగా ప్రకటించిన ముఖ్యమంత్రి కే.చం ద్రశేఖ రావుకు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలుపు తూ యాదాద్రి శ్రీలక్ష్మీ రసిం హస్వామి పరిధిలోని కైలాస



పురం శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయాన్ని సాధించి మంత్రిగా చూడాలని మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. మదర్ డైరీ చైర్మన్‌న లింగాల శ్రీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు ఆంజనేయస్వామి ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, బహదూర్‌పేట పాలసంఘం చైర్మన్ పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు




## పిజిసెట్ రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంకు సాధించిన దాసరి శిరీష

**యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :**
యాదాద్రిభువనగిరి జిల్లా యాద గిరిగుట్ట పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ దాసరి వెంకన్న కుమార్తె దాసరి శిరీష పీజీసెట్ రాష్ట్ర స్థాయిలో 17వ ర్యాంకు సాధించి విజయ బావుటా ఎగురవేసింది. దీంతో శిరీష



కళాశాల అధ్యాపక బృందం, పట్టణ ప్రముఖులు, శిరీష తండ్రి వెంకన్న తోటి ఉద్యోగులు, పై అధికారులు అభినందనలతో ముంచెత్తారు. రానున్న పరీక్షల్లో శిరీష మరింత మెరుగ్గా రాణించి యాదగిరిగుట్టకు మంచి పేరు తీసుకురావాలని, యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు శిరీషకు ఉండాలని ఆకాంక్షించారు.

## పెద్ద పడిశాల గ్రామంలో లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ

**గుండాల, (ప్రభాతవార్త) :**



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో ఆలేరు నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ అవసరం ఉన్న యువతీ యువకులకు ఎమ్మెల్యే సొంత నిధులు వెచ్చించి ప్రతి గ్రామంలో లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేస్తున్నారు. అందులో భాగంగా గుండాల మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు పసుల నాగరాజు, ఉపసర్పంచ్ బండెల ప్రమోద్, యూత్ విభాగం అధ్యక్షులు ఆకుల సాంబయ్య, చేతులమీదుగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గోలి చంద్రయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్ ఇంగ్లీష్ స్కూల్ చైర్మన్‌గా జంపాల సోమన్న

**గుండాల, (ప్రభాతవార్త) :**



మండల కేంద్రంలోని ఇంగ్లీష్ మీడియం స్కూల్ సమక్షంలో జంపాల సోమన్నను విద్య కమిటీ చైర్మన్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థులు బాగా చదివి మంచి ర్యాంకు సాధించాలని, పట్టుదలతో చదవాలని ఎల్లప్పుడూ సాధన చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని, పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్న ఇంగ్లీష్ విద్య ప్రమాణాలను మెరుగు పరిచి పేదవాడి పిల్లలు కూడా ఇంగ్లీష్ మీడియం ఉన్నత విద్యను అవలీలగా అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జైగౌడ్ ఉద్యమ నాయకుల ప్రధానకార్యదర్శి గూడ మధుసూదన్‌గౌడ్, రాష్ట్ర నాయకులు బత్తిని మహేష్‌గౌడ్, సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బడక వెంకన్న, సీనియర్ నాయకులు వీరస్వామి అశ్వాన్ కుమార్, బాలనర్సయ్య, విద్యకమిటీ చైర్మన్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, శాలువాలతో సత్కరించారు.

# బహుజన రాజ్యాధికారం బిఎస్పీ పార్టీతోటే సాధ్యం

*తుంగతుర్తి 22 ప్రభాతవార్త*

బహుజన రాజ్యాధికారం కేవలం బిఎస్పీ పార్టీతోటే సాధ్యమవుతుందని మాదిగ నవ నిర్మాణ రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి నగేష్ మాదిగ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని బిఎస్పీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో బిఎస్పీ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆయనను బిఎస్పీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో మెజార్టీ వర్గానికి న్యాయం జరగాలంటే అది బిఎస్పీ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. సమాజంలో బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అస్తిత్వం కావాలంటే ఒక బిఎస్పీ పార్టీ ఒకటే మార్గమని అది ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. దండోరా ఉద్యమం ద్వారా ప్రభావితమైన ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా అనేక సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నానని అన్నారు. తాను 2018 సంవత్సరంలో సిపిఎం, బిఎల్ఎఫ్ పార్టీ తరఫున తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచానని



అన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలను ప్రశ్నించడంలో తాను ఎప్పుడు ముందు వరుసలో ఉంటానని అన్నారు. బిఎస్పీ పార్టీ తరఫున తనకు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడిగ మల్లేష్ యాదవ్, నల్గొండ జిల్లా పార్టీ ఇన్‌చార్జి ఆదిమల్లు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌సి కమిటీ నియమించి, ఐఆర్ వెంటనే ప్రకటించాలి

*శాలిగౌరారం 22 ప్రభాతవార్త*

పిఆర్‌సి కమిటీని నియమించి ఐఆర్ వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం అన్నారు. మంగళవారం టిఎస్ యుటిఎఫ్ శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని, మొదటి పిఆర్‌సి గడువు ముగిసినప్పటికి పూర్తిస్థాయిలో అమలు జరపలేదని ఇంకా రెండో వేతన సవరణ కమిటీ నియామకం కాలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించి వెంటనే ఉద్యోగులకు మధ్యంతర భృతిని ప్రకటించాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను ప్రమోషన్లు, బదిలీలు, నియమాకాల ద్వారా పూర్తి చేయాలని పండిట్-పిఈటీ అబ్రిడేషన్‌లో నెలకొన్న అవాంతరాలను తొలగించి సత్వరమే పండిట్ పిఈటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అలాగే మోడల్ స్కూల్ మరియు కెజిబివి తదితర అన్ని



రకాల యజమాన్యాల సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మధుసుదన్‌రెడ్డి, జిల్లా బాధ్యులు రాకేష్, రాములు, శాలిగౌరారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఫీ, శంకర్, కార్యకర్తలు రవికుమార్, లింగారెడ్డి, రాములు, యాదగిరి, శ్రీనివాసచారి, చక్రపాణి, సైదులు, శ్రీహరి, నరేందర్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు

*ఆలేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీతని తెలంగాణ కేసీఆర్ ముఖ్యమంత్రి ఆలేరు అభ్యర్థిని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజున పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ ఆధ్వర్యంలో శివాలయంలో ఆంజనేయ స్వామికి ఆకు పూల నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే హ్యాట్రిక్ విజయం సాధించి మంత్రిగా రావాలని ప్రత్యేక నిర్వహించామని ప్రజలు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి విజయం పట్టం కడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ, కౌన్సిలర్ బేతి రాములు,



ఆత్మ కమిటీ చైర్మన్ జెల్లీ నర్సింహులు, డైరెక్టర్ పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీను, సరబ్ సతీష్, దయ్యాల సంంతప్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి

## ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి

*ఆలేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ఉన్న వికలాంగులకు నామినేటెడ్ పోస్టులో రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అద్యక్షులు కే వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయి సదస్సు ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జిల్లా అధ్యక్షులు సురూపంగా ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు విలకలాంగులకు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం




జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మనం ఉపేందర్ జిల్లా కోశాదికారి బొల్లెపల్లి స్వామి, జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు మధిర పద్మ, జిల్లా నాయకులు నాగయ్య, ఆవాజ్, జిల్లా కార్యదర్శి ఇక్బాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పౌల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని, ఎమ్మెల్యేని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

*మద్దిరాల 22 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని, తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌ను మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడవసారి సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గ టికెట్లు ప్రకటించడంతో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు రజాక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మంత్రిని, ఎమ్మెల్యేని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

*తిరుమలగిరి 22 ప్రభాతవార్త*



జిల్లాను అభివృద్ధిపథంలో నడిపిన మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన గాదరి కిషోర్‌కుమార్‌కు ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీగా మూడవసారి టికెట్ కేటాయించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం హైదరాబాదులో పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారిని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తిరుమని యాదగిరి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థలాన్ని పరిశీలించిన ఆర్ఎం

*తిరుమలగిరి 22 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కోసం స్థలాలను ఉమ్మడి నల్గొండ జిల్లా ఆర్ఎం శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రాస్‌రోడ్ సమీపంలో ప్రయాణీకులకు అనువైన స్థలం ఉన్నట్లయితే బస్టాండ్ నిర్మిస్తామన్నారు. అదేవిధంగా స్థల దాతలు ఎవరైన ఉంటే సహకరించాలని కోరారు. ఆమె వెంట డిప్యూటి ఆర్ఎం మాధవి, డిపో మేనేజర్ శ్రీనివాస్, సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగశ్రీ, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

*నూతనకల్ 22 ప్రభాతవార్త*



విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెంకెపెల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి ,చెందిన దూదిగాం రవి(30) సరదాగా అదే గ్రామ శివారులో ఉన్న పాలేరు వాగులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. చేతికందిన కొడుకు ఆకస్మాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రుల రోధనలు పలువురిని కంటతడి పెట్టించింది.

# మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌కు ఉత్తమ అవార్డులు




మేళ్ళచెరువు ఆగస్ట్ 22 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ వారికి గ్రీన్‌టెక్ ఫౌండేషన్‌వారు మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహి ంచిన యాన్‌వల్ గ్రీన్ సమి ్మట్ నందు రెండు ఉత్తమ అవార్డులను అస్సాం రాష్ట్ర మాజీ గవర్నర్ డాక్టర్ జగదీష్‌ముక్తి చేతుల మీదుగా మై హోం జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులకు, కార్మికులకు పనిలో నైపుణ్యత, భద్రతలు, ఆరోగ్యం, ప్రథమ చికిత్స, వ్యక్తిత్వ వికాసం, పర్యావరణం, కాలుష్య నివారణ, కార్ప ్రేషన్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి, సేవా కార్యక్రమాలు ఇంకా అనేక రకాల విషయాలలో ఉద్యోగ కార్మికులకు బాధ్యత, శ్రద్దగా శిక్షణ కార ్యక్రమాలు నిర్వహి స్తున ్నందుకు గ్రీన్‌టెక్ ఫౌండేషన్‌వారు రెండు ఉత్తమ అవార్డులు అందించారని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగు లకు, కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. అవార్డులు లభించినందుకు హర్షం వ ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం

**- రాష్ట్ర ప్రవాస్ యోజన ప్రోగ్రామ్ ఇంఛార్జ్ నిలయ్‌నాయక్**

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 22 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలలో కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి అధికారం చేపడుతుంది. మోడీ నేతృత ్వంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందని మహారాష్ట్ర ఎమ్మెల్సీ, ప్రవాస యోజన కార్యక్రమ రాష్ట్ర ఇంఛార్జ్ నిలయ్‌నాయక్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం బిజెపి ప్రవాస్‌యోజన కార ్య క్రమంలో భాగంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సమావేశంలో నిలయ్‌నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత ్వం ద్వారా తెలంగాణ రాష్ట్ర ్ఠంలో చేపడుతున్న అభివృద్ధి పథకాలు, వివిధ అభివృద్ధి పనులకు కేటాయిస్తున్న నిధులను వివరించారు.దేశభక్తి ఉన్న ప్రతి ఒక ్కరు కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, అవినీతి కుటుంబ పాలన నుండి దేశాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని గెలిపించాలన్నారు. అదేవిధంగా బిపిరాష్ట్రకార్యవర్గసభ్యులు డా.గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డిలు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రభుత్వ భూములను దోచుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించకుండా బిఆర్‌ఎస్ కుటుంబసభ్యులకే కేటాయిస్తున్నారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు ఈనెల 23న డబుల్ బెడ్‌రూం ఇండ్లు పేదలకు పంచాలని కోరుతూ రాష్ట్ర ఎమ్మెల్యేల ఇంటిని ముట్టడించే కార్య క్రమం చేపట్టామనా ్నరు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేముల శేఖర్‌రెడ్డి, పత్తిపాటి విజయ్, అంబళ్ల నరేష్,అబ్బాస్, బాలాజీనాయక్, కుందూరు కోటిరెడ్డి, ముస్కుల చంద్రారెడ్డి, చింతలపూడి ఉమ,ఇంటి రవి తదితరులుపాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య



హుజూర్‌నగర్ ఆగస్ట్ 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం తెల్లవారుజామున 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని జె.శివాని ఫా ్యన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. దీంతో పాఠశాలలో ఉన్న సుమారు 300 మంది విద్యార్థులు భయాందోళనలకుగురయ్యారు. ఎస్‌ఐహరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం బక్కయ ్యగూడెం గ్రామానికి చెందిన జిల్లోజు వీరాచారి ధనలక్ష్మిల పెద్ద కుమార్తె హుజూర్‌నగర్ పట్టణంలోని మహాత్మాజ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాలలో 9వతరగతి చదువుతుంది. కాగా సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ పేరెంట్స్ ్ మీటింగ్ నిమిత్తం వీరాచారికి ఫోన్ చేసిరమ్మనగా.. మరో రోజు వస్తానని చెప్పడంతో అదేరోజు పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. అదేరోజు రాత్రి బాధితవిద్యార్థిని తోటి విద్యార్థులతో కలసి భోజనం చేసి పడుకొని ఆ తర్వాత తెల్లవారుజామున గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని చనిపోయిందని ఎస్‌ఐ తెలిపారు. ఇదిలా ఉండగా ..బాలిక ఆత్మహత్య పట్ల కారణాలు ఇలా వినిపించాయి. ఇటీవల పాఠశాలలో విద్యార్థుల ప్రవర్తన గురించి తెలుసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత విద్యార్థులను మందలించి ప్రవర్తన మార్చుకోవాలని చెప్పి ఆ విషయాన్ని తల్లిదండ్రులకు చేరవేశారు. అనంతరం తల్లిదండ్రులను పిలిపించి వారి పిల్లలను తల్లిదం ్రులకు అప్ప గించారు. శివాని తల్లిదండ్రులు మంగళవారం పాఠశాలకు రావాల్సి ఉన ్న ందున తల్లిదండ్రులు మందలిస్తారనే భయంతో ఆత్మహత్య చేసుకున ్నట్లు తెలుస్తో ంది. బాలిక మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం స్థానిక ఏరియా హాస్పటల్‌కు తరలించారు.బాలికతల్లి ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ హరికృష్ణ వెల్లడించారు.

# రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం



మఠంపల్లి ఆగస్ట్ 22 ప్రభాతవార్త

రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 80 సీట్లపై గెలిచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం ఖాయమని నల్లగొండ ఎంపి ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఒక ప్రైవేట్‌కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీనాయకులు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ గాదె ఎలియాస్‌రెడ్డిఅనారోగ్యంతో ఉండటంతో ఆయనను పరామర్శించారు. అనంతరం మాజీ సర ్పంచ్ ఆదూరి స్రవంతి కిశోర్‌రెడ్డి నివాసంలో పార్టీముఖ్య కార్యకర ్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంతోపాటు రాష్ట్ర ్ఠంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దాదాపుగా ఖాయమైందన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని ఆయన అన్నారు. అధికార పార్టీ అంగబలం, అర్థబలంతో అధికార దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి తాను చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు. మండలపార్టీ అధ్యక్షుడు భూక్యామంజునాయక్, కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో బిఆర్‌ఎస్ శ్రేణుల సంబరాలు

మఠంపల్లి ఆగస్ట్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన 115 మంది అభ్యర్థుల జాబితాలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కి మళ్లీ టికెట్ ఖరారు చేస్తూ పేరు ప్రకటించడం పట్ల మండలవ్యాప్తంగా ఉన్న బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద ్ద సంఖ్యలో మఠంపల్లి మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ హుజూర్‌నగర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి పేరు ప్రకటించడం పట్ల సిఎం కెసిఆర్‌కు వారు కృతజ ్ఞత లు తెలిపారు. గతంలోకంటే ఎకు ్కవ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల పార్ ్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ ్చయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజూర్ నగర్




## కన్నుల పండువగా బిఆర్‌ఎస్ సంబరాలు

మేళ్ళచెరువు ఆగస్ట్ 22 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో మంగళవారం మండల బిఆర్‌ఎస్ శాఖ ఆధ్వర్యంలో కన్నుల పండువగా సంబరాల కార్యక్రమాలు నిర్వహించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డికి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన సందర్భంగా భారీస్థాయిలో స్వీట్లు పంచుతూ బాణసంచా కాలుస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్, శానంపూడి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షులు సూరిశెట్టి బసవయ ్య, ప్రధాన కార్యదర్శి బోగాల బాలవెంకటరెడ్డి, సర ్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఉపసర్పంచ్ బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కాకునూరు శంభిరెడ్డి, ఆలయ చైర్మన్ వజ్రా వెంకటరెడ్డితోపాటు పెద్ద సంఖ్య లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

ఆలేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త:




ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ సిటిజన్లకు ఓటు నమోదుపై అవగాహన కల్పించిందని, దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కుమనకు రాజ్యాంగం సూచించారు. 18 ఏండ్లు నిండిన యువతి యువకులు పేర్లను వంద శాతం ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, కమిషనర్ చక్రపాణి, డిప్యూటి తాసిల్దార్ ఇంద్రీస్, ఆర్ఐ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ కిస్తూ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి




మోతె, ఆగస్టు 22, ప్రభాతవార్త: మన ఊరు, మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కోదాడ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి మంగళవారం మోతె మండలంలోని ఉర్లుగొండ, నర్సింహాపురం, తుమ్మగూడెం, నేరేడవాయి, గోపతండా, గొల్లగూడెం, కరక్కాయలగూడెం, విభలాపురం, మామిళ్లగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి, తన విద్యా సంస్థల ద్వారా ఎన్నో వేల మంది విద్యార్థులకు తక్కువ ఫీజ్‌లతో విద్య అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

### ...ఎంపిపి,జెడ్పీటిసిల డిమాండ్

చందంపేట,22ఆగష్టు,ప్రభాతవార్త: రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని చందంపేట ఎంపిపి పార్వతి చందునాయక్, జెడ్పీటిసి బుజ్జిలచ్చిరాం నాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్‌లను నెరవేర్చాలని గత 16రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న రెండవ ఏఎన్ఎంలకు ఎంపిపి,జెడ్పీటిసిలతోపాటు కాంగ్రెస్ నియోజక వర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండవ ఏఎన్ఎంలకు వందశాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని, ఎలాంటి రాతపరీక్షలు లేకుండా రెగ్యలర్ చేయాలని, మరణించిన కుటుంబాలవారికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా, హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. అదేవిదంగా 8గంటల పనివిధానం, ఉద్యోగభద్రత తదితర డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 16సంవత్సరాలుగా గ్రామీణప్రాంతాలలో ఉంటూ కాంట్రాక్టు



పద్దతిలో పనిచేస్తున్నారని, కుటుంబాలకు దూరంగా ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. వారి సర్వీస్‌ను పరిగణలోకి తీసుకుని వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి నోముల మల్లయ్య యాదవ్, చందంపేట మాజి సర్పంచ్ మూడవత్ బాలు, వాంకునవత్ ఖండియానాయక్, గుద్దేటి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన చేనేత కార్మికులకు జియోట్యాగ్ ఇవ్వాలి

### ....చేనేత పరిరక్షణ సేవాసమితి

చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త: చండూరులోని అర్హులైన చేనేత కార్మికులందరికి జియోట్యాగ్ నెంబర్లు కేటాయించాలని చేనేత పరిరక్షణ సేవాసమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జరిగి సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ చండూరులో కొందరు కార్మికులు మగ్గాలు కలిగి ఉన్నప్పటికీ జియోట్యాగ్ నెంబర్లు లేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. అదేవిదంగా టైఅండ్ డై చేస్తున్న కార్మికులకు కూడా జియోట్యాగ్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలో ఉన్నతాధికారులను కలువనున్నట్లు ఆయన వెల్లడించారు. సేవాధృక్పదంతో సమయం కేటాయించి చేనేతలకు సేవలందించేందుకు ముందుకు వచ్చే ఎవరికైనా తగిన పదవులు,



సభ్యత్వాలు ఇవ్వడానికి తమ సమితి సిద్దంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంగెపు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు కర్నాటి శ్రీనివాసులు, చెరిపల్లి కృష్ణ,సహాయ కార్యదర్శులు వర్కాల విజయ్‌కుమార్, రావిరాల అశోక్, చెరిపల్లి నరేష్, కోశాధికారి కర్నాటి యాదయ్య, అధికార ప్రతినిధి రాపోలు జగదీశ్వర్, ముఖ్య సలహాదారు చెరుపల్లి వెంకటేశం, హైద్రాబాద్ ఇన్చార్జ్ చిలుకూరి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి సేవలు చిరస్మరణీయం - కొండ సైదులుగౌడ్

గరిడేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



ప్రముఖ చలనచిత్ర నటులు, మాజి మంత్రి కొణెదల చిరంజీవి అందిస్తున్న సమాజసేవలు చిరస్మరణీయమైనవని మండల చిరంజీవి అభిమానసంఘం అధ్యక్షులు కొండ సైదులుగౌడ్ అన్నారు. మండలంలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో మంగళవారం చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, పలకలు, పెన్నులు, స్వీట్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా కొండ సైదులుగౌడ్ మాట్లాడుతు చిరంజీవి సినీజీవితానికే పరిమితం కాకుండ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడడం ఎంతో అభినందనీయమన్నారు. చిరంజీవి ఏర్పాటు చేసిన బ్లడ్‌బ్యాంక్ వేలాది మంది ప్రాణాలను నిలబెట్టిందని, నేత్ర దానంతో వేలాదిమంది జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. మథర్‌థెస్సాను ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవలో భాగస్వామ్యులు కావటం విశేషమన్నా రు. కరోనా సమయంలో ఎంతోమందికి ఆక్సిజన్‌ను అందించి ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత చిరంజీవికే దక్కుతుందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడుతు సామాజికసేవతో పాటు రాజకీయ పార్టీని స్థాపించి ధనికవర్గాలకు సీట్లు ఇవ్వకుండ అణగారిన బిసి కులాల ఎదుగుదలకై 100 సీట్లు కెటా యించిన ఘనత మెగాస్టార్ చిరంజీవికే దక్కుతుందన్నారు. చిరంజీవిని ఆద ర్శంగా తీసుకుని ఆయన అభిమానులు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో చిరంజీవి ప్రజాసేవా సమితి మండల గౌరవ అధ్యక్షులు తొడేటి వెంకటేశ్వర్లు, అభిమానసంఘం నాయకులు మల్లం రమేష్, దాబాజీ, జాన్‌పాషా, గోలి మదర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

# పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త

బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామంలో ఈ నెల 27న నిర్వహించతలపెట్టిన బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దేశం విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్‌కు మంగళవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అఫ్రోజ్, శ్రీకాంత్ తదితరులున్నారు.




# ఘనంగా పైళ్ల జన్మదిన వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మూడో సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త



# ఆర్థిక సహాయం అందజేసిన కంచర్ల

మునుగోడు ఆగస్ట్ 22 ప్రభాతవార్త



మనుగోడు మండలం చీకటిమామిడి గ్రామ పంచాయితీ పరిధిలోని రాజీవ్‌నగర్‌కు చెందిన గుర్రం నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి పంపించిన రూ.10 వేల నగదును మంగళవారం గ్రామస్తులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలకుంట్ల శ్రీను, రూపని నాగరాజు, గుర్రం ఎట్టయ్య, సిరిగమల్ల వెంకన్న, గుర్రం లింగరాజు, గుర్రం వెంకన్న, రూపని శ్రీను, పల్లపు పెంటయ్య, పల్లపు తిరుపతి, పల్లపు శ్రీను, గుర్రం నరసింహ, గుర్రం మహేష్, గుర్రం సత్తయ య్య, రూపని సైదులు, శిరసు నాగేష్ తదితరులున్నారు.

# అంగాన్వాడీ కేంద్రాల చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చండూరు ,శిర్దపల్లి, తాస్కాని గూడెం, కస్తాల, ఖమ్మందానిగూడెం అంగాన్వాడీ కేంద్రాలకు చెందిన బరువు తక్కువ ఉన్న చిన్నారులకు డాక్టర్ మాస రాజు మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తల్లులకు తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడిటీచర్స్ అనంతుల సునీత, రాజేశ్వరి, శోభ, రాపోలు సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్‌పై అవగాహన

నార్కట్‌పల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



త్వరలో ఎన్నికలు రానున్న తరుణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించడానికి ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ద్వారా ఓటు ఎలా వేయాలి అనే విషయంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయితీలలో , పట్టణాలలో నగరాల్లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని నార్కట్‌పల్లి, చిన్ననారాయణపురం గ్రామాల్లో నమూనా ఓటింగ్ మెషిన్‌ను ప్రదర్శించి ఓటు వేసి విధానం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక బూత్ లెవెల్ అధికారులు, అంగన్‌వాడి టీచర్లు మరియు సంఘ సహాయకులతో కార్యక్రమ ఇంచార్జీలు డా॥దూదిమెట్ల శ్రీనివాస్, ఏపిఎం మరియు అజాం ఖాన్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు





**ప్రభాతవార్త, సూర్యాపేట :** ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి నల్లగొ ండ జిల్లాలోని 12 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఖరారు చేయడంతో మంగళవారం సూర్యాపేటలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బొకేలను అ ందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, నోముల భగత్, పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రకుమార్ నాయక్‌లు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. కొంత సేపు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. అదే విధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సారధ్యంలో హైద్రాబాద్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్

### పోలింగ్ ప్రక్రియ, ప్రత్యేక సదుపాయాలపై వయోవృద్ధులకు అవగాహన



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** వయోవృద్ధులు ప్రతిఒక్కరు ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఉదయాదిత్యభవన్‌లో మంగళవారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధులకు పోలింగ్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక సదుపాయాల కల్పన తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తూ, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌ల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు ఎంతో ప్రాముఖ్యత విలువ ఉందని, ధనికులకు పేదలకు ఓటు హక్కు అందరికీ సమానమే అని తెలిపారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు అనేక మార్పులు చేపడుతూ, వివిధ రకాల సదుపాయాలను అందుబాటులోకి తెస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు. ఇందులో బాగంగానే 80 ఏండ్లు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు తమ ఇంటి నుండే ఓటు హక్కను వినియోగించుకునే వెసులుబాటును కల్పించిందని వివరించారు. ఇంటి నుండి ఓటు వేయదల్చుకున్న వారుఎన్నికల ప్రకటన వెలువడిన మీదట నిర్ణీత ఫారం 12 డి నింపి తమ అభ్యర్థనను తెలియజేస్తే, పోలింగ్ అధికారి నేతృత్వంలోని సిబ్బంది వారి ఇంటి వద్దకు వచ్చి సిక్రెట్ బ్యాలెట్ విధానాన్ని అనుసరిస్తూ ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఓటు వేయడానికి ఇంటి నుండి కేంద్రంకు, తిరిగి వెళ్ళడానికి వాహనం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాల పనితీరుపై అనుమానాలను నివృత్తి చేస్తూ పూర్తి అవగాహన కల్పించేందుకు వీలుగా కలెక్టరేట్ ఇతర కార్యాలయాల్లో నమూనా కేంద్రాలను నెలకొల్పడం జరిగిందన్నారు. జిల్లాపరిషత్ సిఈఓ స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు బ్రహ్మాస్త్రం అని ఓటు ద్వారా ప్రజలకు సేవ చేసే మంచి వారిని అవకాశం వుంటుందని అన్నారు. ఓటు అమ్ముకోకుండా సక్రమంగా వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య పటిష్టతకు పాటుపడాలని అన్నారు. ఈసందర్భంగా పలువురు సీనియర్ సిటిజెన్స్‌ను శాలువాతో జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణు వర్ధన్‌రెడ్డి, తహాశీల్దార్ శ్రీనివాస్, నల్లగొండ నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి లక్ష్మినారాయణ, సీనియర్ సిటిజన్ ఫోరమ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# థాయ్‌లాండ్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



**నల్లగొండటౌన్ ఆగస్ట్ 22 ప్రభాతవార్త :** అంతర్జాతీయ కో ఆపరేటివ్ బ్యాంక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘాల కోసం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్‌డిజిఎస్) ఫైనాన్సింగ్ సాధించడంపై మంగళవారం నుండి ఈనెల 25వరకు థాయిలాండ్‌లో ఎన్ఈడిఏసి ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పర్యావరణ స్పృహతో కూడిన వ్యవసాయ పద్ధ తులను రూపొందించడానికి శిక్షణ, సహకార రైతులను శక్తివంతం చేసే లక్ష్యంతో ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థిరమైన ఫైనాన్సింగ్ పద్ధతులపై, వ్యవసాయ సహకారాలలో ఎస్‌డిజిఎస్‌లను సాధించడానికి, వ్యూహాలను నేర్చుకోవడానికి పరిశ్రమ నిపుణులు థాయ్‌లాండ్‌లోని తోటి సహకార రైతులతో నెట్‌వర్ క్, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడానికి, ఆచరణాత్మక నైపుణ్యాలను సంపా దించడానికి అనువైన అవకాశం అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల కోసం స్థిరమైన ఫైనాన్సింగ్ ఎంపికలను అన్వేషించడం, సహకార వ్యాపార నమూనాలలో డిఓలను సమగ్రపరచడం వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆర్థిక అక్షరాస్యత, నిర్వహణ నైపుణ్యాలను పెంపొందిం చడం, సహకార నెట్‌వర్క్‌లు, సహకార సంఘాలను బలోపేతం చేయడమే అని తెలిపారు. విజయవంతమైన స్థిరమైన వ్యవసాయ సహకార సంఘాల కేస్ స్టడీస్, వర్క్‌షాప్ కార్యకలాపాలలో ఇంటరాక్టివ్ సెషన్‌లు, గ్రూప్ డిస్కషన్ లు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఐసిబిఏ బీమా చైర్మన్ సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీ ప్రసన్నకుమార్,కొండూరు రవీంద్ర రావు,

## కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ,22ఆగష్టు,ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్రకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రవీంద్రకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఉన్నారు.

# రాష్ట్రంలో నిశబ్ద విప్లవం నెలకొంది

### ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లో ఉన్నాయి

### 70 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్రంలో నిశబ్ద విప్లవం నెలకొంది. ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారు. అవినీతి పేరుకుపోయింది. ప్రజలు ప్రభుత్వంపై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. అధికార పార్టీ నాయకుల దందాలు పలు నియోజకవర్గాల్లో పెరిగిపోయాయి. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు. రాష్ట్రంలో నిశ శ్శబ్ద విప్లవం కొనసాగుతుందని మాజీ టిపిసిసి అధ్యక్షుడు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దోపిడికి పాల్పడుతున్నారని జరగబోయే ఎన్నికల్లో వారిని ఇంటికి పరిమితం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని రానున్న ఎన్నికల్లో 70 శాసనసభ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుని అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని



జోస్యం చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 ఎమ్మెల్యే స్థానాలను కాంగ్రెస్ గెల్చుకోవడం ఖాయమన్నారు. ఈ విషయంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నేటి వరకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. టిఆర్ఎస్ పార్టీ గ్లోబల్ ప్రచారంతో అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. కోదాడ మండలం గుడిబండ గ్రామంలో దళితబంధులో చోటుచేసుకున్న అక్రమాలపై ఆధారాలతో సహా నిరూపిస్తే అందుకు బాద్యులైన ఏ ఒక్కరిపై చర్యలు తీసుకోలేద న్నారు. తామిద్దరం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందుతామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పుడు రెండు నియోజకవర్గాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు ప్రజలు ఇప్పటికీ అభివృద్ధిని మరువలేదన్నారు. ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముస్లింలకు కేవలం 4 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఇస్తున్నారని, సదరు రిజర్వేషన్లు గతంలో కాంగ్రెస్ పార్టీ కల్పించిందేనన్నారు. అవినీతిలో రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందన్నారు. పంటల భీమా పథకం అమలు జరగడ ం లేదన్నారు. మద్యం అమ్మకాల్లో రాష్ట్రం ముందు వరుసలో ఉందన్నారు. ఈ సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, నాయకులు చకిలం రాజేశ్వరరావు, కక్కిరేణి శ్రీనివాస్, వేములకొండ పద్మ, చింతమళ్ల రమేష్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.